# చిరువిక్రయదారులపై రైల్వేశాఖ నిర్లక్ష్యం తగదు

## - వైయస్సాఆర్ పార్టీనేత మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం : చాలా కాలంగా విజయనగరం రైల్వేస్టేషను నుండి పొరుగునున్న శ్రీకాకుళం, పలాసా, విశాఖ స్టేషన్ల మధ్య నడిచే పాసింజరు రైళ్లలో తినుబండారాలు అమ్ముకొని జీవిస్తున్న చిరు విక్రయదారులు రైల్వే అధికారుల నిర్ణయ ఫలితంగా జీవనోపాధి కోల్పోయారని, మానవతా దృక్పథంతో సంబంధిత శాఖాధికారులు వారిని ఆదుకోవాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) రైల్వే అధికారులను కోరారు. ఉపాధి కోల్పోయిన చిరు విక్రయదారులు మంగళవారం శ్రీనివాసరావును కలసి వారి సమస్యలు విన్నవించుకుంటూ అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిపైనే తమకుటుంబాలు జీవిస్తున్నాయని, రైళ్లలో ఎటువంటి తప్పిదాలకు పాల్పడకుండా, సత్ప్రవర్తనతో ప్రయాణీకుల పట్ల మర్యాదలు పాటిస్తున్నామని తెలిపారు. తమకు వేరొక వృత్తి లేనందున రైళ్లలో విక్రయాలు నిర్వహణ వలనే జీవిస్తున్నామన్నారు.కొందరు సంఘ విద్రోహశక్తుల చర్యలు ఫలితంగా రైల్వే అధికారులు రైళ్లలో చిరు ఆహార పదార్ధాలు విక్రయాలు నిషేధించినందున తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని తమ కుటుంబాలను ఆదుకోవాలని మజ్జి శ్రీనివాసరావుకు విన్నవించుకొన్నారు. ఈ మేరకు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైల్వేశాఖాధికారులు, రైల్వే పోలీసులతో పాటు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారంనకు కృషి చేస్తానన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం టీడీపీ కార్యకర్తలు నాయకులతో సమావేశమయ్యారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు అప్పారావు జోగులు, బుజ్జిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు జన్ని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడిచి తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలి

### అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.సుధాకర్



అనంతగిరి : యువత చెడు ఆలోచనలకు పోకుండా మంచి మార్గంలో నడవాలని అనంతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రావు, అన్నారు.

మంగళవారం ఆయన వాలాసి లొంగు పర్తి, నిమ్మలపాడు, గ్రామాలను సందర్శించి ప్రజలతో స్నేహ పూర్వక కార్యక్రమంలో తమ సిబ్బందితో పర్యటించి గిరి గ్రామాలలో యువత చెడు మార్గంలో పెరగకుండా మంచి బుద్ధులు కలిగి ఉండాలని అలాగే పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న యువత పోలీస్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని ఈ మధ్యనే మండలంలో ఏడుగురు యువకులకు సీఆర్పీ ఎఫ్ పోలీసులు గా ఎంపికయ్యారని తెలిపారు ఇందులో భాగంగా చిన్న పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## పరుగుపోటీల విజేతలకు బహుమతి ప్రదానం



విజయనగరం: లక్ష్యంను సాధించాలనే పట్టు దలకు కృషి తోడైతే విజయం వరిస్తుందని థెరిస్సా క్లబ్ అధ్యక్షులు కోలగట్ల తమ్మన్నశెట్టి అన్నారు. మంగళవారం అలయన్స్క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన బహుమతిప్రదాన సభలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల జీవితం కూడా పరుగు పందెం వంటిదేనని విద్యార్థులు ప్రతీ రోజూ ఒకవైపు చదువు మరోవైపు క్రీడలు ఇతర అంశాలలో పాల్గొనేందుకు చురుగ్గా ఉండాలని, నిరాశ, నిస్పృహలకు లోనవకూడదని, పోటీల్లో పాల్గొన్న ప్రతీవారూ విజేతలు గాలేరని, ఓటమి విజయానికి తొలి మెట్టుగా భావించి స్ఫూర్తి పొందాలని అన్నారు. అనంతరం ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల స్థాయిలో నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెంలో విజేతలకు బహు మతులను, ప్రశంసా పత్రాలను అందచేశారు.

ఈ కార్యక్రమంలో అలయన్స్క్లబ్ అంతర్జాతీయ కమిటీ ఛైర్మన్ సముద్రాల గురుప్రసాద్, జోన్ ఛైర్పర్సన్ సుభద్రాదేవి, పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.ఎస్.ఎ నిధులపై ఆడిట్

విజయనగరం: జిల్లాలోని ఉన్నత పాఠశాలకు విడుదల చేసిన 2018-19 ఆర్.ఎం.ఎస్.ఎ నిధులపై ఈనెల 26 నుంచి ఆడిట్ జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలిపారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు స్థానిక సంస్థానం ఉన్నత పాఠశాలకు 28వ తేదీ , 29వ తేదీల్లో రికార్డులతో హాజరుకావాలని తెలిపారు. నగదుపుస్తకం, బ్యాంకు స్టేట్మెంట్స్, మంజూరు ఉత్తర్వులు, ప్రొసీడింగ్స్బ్యాంకు ఎంట్రీ రిజిస్లర్, స్టాక్ రిజిస్టర్, ఖర్చులు, ఒరిజనల్ ఓచర్లు, బిల్లులు, ఇన్వాయిస్లుఉన్న నగదు, ఇతర రిజిస్టర్లు, సివిల్ వర్క్స్, సపోర్టింగ్ మెటీరియల్ ఎం.బుక్స్తో సహాఎస్ఎండిసి ఎస్ రిసోల్యుసన్స్, అదర్ రిటేటెడ్ డాక్యుమెంట్లు, ఫైల్స్(ఆడిట్)ఖర్చుకాని బేలన్స్లు రిమిటేడ్, బ్యాంకు పే స్లిప్స్ తదిర పుస్తకాలతో హజరుకావాలని పేర్కొన్నారు.

## అరకొర విత్తనాలతో రైతుల అవస్థలు

### -ఆలమండలో రెండో రోజూ అదే పరిస్థితి - నిరాశతో వెనుదిరిగిన వైనం



దేవరాపల్లి : మండలంలో అరకొర విత్తనాల పంపిణీలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విత్తనాల కోసం రైతులు పడుతున్న కష్టాలకు ఫలితం దక్కలేదు. దేవరాపల్లి సొసైటిలో విత్తనాలు దొరక్క రైతాంగం నిరాశలో పడింది ,అయిన అలమండ సొసైటిలో విత్తనాల పంపిణి ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెప్పడంతో రైతులు ఆశలు పెంచుకున్నారు. ఈ సొసైటిలో రెండో రోజు జరిగిన విత్తనాల పంపిణిలో అదే పరిస్థితి నెలకొంది. మండలంలో 27 గ్రామ పంచాయితీల నుంచి రైతులు మంగళవారం అలమండ సొసైటీ కి ఉదయం 6 గంటలకే తరలివచ్చి బారులు తీశారు. విత్తనాలు తక్కువ రైతులు ఎక్కువ కావడంతో వ్యవసాయాధికారులు తలలు పట్టుకున్నారు. డిమాండుకు తగ్గ విత్తనాలు రాకపోవడంతో రైతుకు న్యాయం చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారు .మొదట రోజు విత్తనాలు దొరక్క వెనుదిరిగిన రైతులు, రెండో రోజయిన దక్కించుకోవాలని చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో అసహనంతో రైతాంగం ఇంటి ముఖం పెట్టారు .గత్యంతర పరిస్థితిలో ప్రయవేట్ డీలర్లను ఆశ్రయించి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకుంటున్నారు. తమ కష్టాలు తీరేదన్నాడోనని రైతాంగం అవేదన చెందుతుంది.

## ఆక్రమణలు తొలగింపు



భీమునిపట్నం : స్థానిక పాత బస్సు స్టాండ్ మునిసిపల్ సత్రంలో జోనల్ కార్యాలయంకి చెందిన షాపు వెనకాల అక్రమంగా షేడ్ నిర్మిస్తున్నారని పిర్యాదు రావడంతో భీమిలి జోనల్ కార్యాలయం సిబ్బందితో జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ మెహబూబజాన్ల ఆధ్వర్యంలో షేడ్ ను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోవిందరావు మాట్లాడుతూ ఎవరైనా మున్సిపాలిటి కి చెందిన స్థలాలో ఆక్రమణలు చేపడితే ఉపేక్షించేది లేదని ఇక మీదట ఎవరైనా చేపడితే వారి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చిరించారు.

# టెండర్లు నిలపండి: కౌన్సిల్ అభ్యంతరాలు

విజయనగరం : ప్రభుత్వం మారింది. ఎన్నికల ముందు పనులకు టెండర్లు వేయాలనుకున్నా కుదరకపోవచ్చు దానిని ఆసరాగా తీసుకుని ఇప్పుడు టెండర్లు పిలవద్దని కౌన్సిలర్ గాడి అప్పారావు, రాజేష్ అధికారులను నిలదీశారు. మంగళవారం పురపాలసంఘం సాధారణ సమావేశం చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. అలాగే ఇ-గవర్నర్ విధానంపై వచ్చిన చర్చలో కూడా ఆ విధానం ద్వారా జరుగుతున్న పనులపై కూడా ఆ అంశాలను కౌన్సిల్ ఆమెదానికి పెట్టడం సరికాదని అన్నారు. ఎజండాలో జిల్లా సైనిక అధికారి సైనిక దళంలో పనిచేస్తున్న వారి ఆస్థులపై పన్నుల మినహాయిబపు కోరుతూ పెట్టిన అర్జీలను గూర్చి చర్చిస్తూ 1997 నుండి వచ్చిన పన్నుల మినహాయింపు కోరగా...దానిపై కౌన్సిల్ మండిపడింది. ఇంతకాలం మౌనం వహించి ఒక్కసారి వారి అర్జీలను పరిశీలించడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. డిమాండ్ బకాయిల మినహాయింపుపై వెంటనే వివరణ ఇవ్వాలని అంతవరకు ఆ ఎజండా వాయిదా వేయాలని పట్టుపట్టారు. దాంతో చైర్మన్ ఆ అంశం వాయిదా వేశారు. కుక్కల నియంత్రణ శస్త్ర చికిత్సలు వ్యాధినిరోధక టీకాలలపై సుప్రీం ఇచ్చిన ఆదేశాలు అమలుకు ఇచ్చిన కార్యక్రమం కూడా చాలా అస్తవ్యస్థంగా ఉందని పట్టణంలో కుక్కల బారిన అనేకమంది పడుతున్నారని గాడి అప్పారావు తీవ్రంగా విమర్శించారు.

వెంటనే ఇద్దరు అధికారులను పరిశీలకులుగా వేయాలని కోరారు. ప్రేవేటు ఏజన్సీల ద్వారా నియామకాలపై కూడా స్పందిస్తూ నియామకాలు వారి వివరాలు ఇంతవరకు జరిగనట్టు కాదని త్వరలో కార్పరేషన్ అవుతున్న దృష్ట్యా వారి నిబంధనల మేరకు నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అలాగే అధికారుల అద్దె వాహనాలపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ వాడాలని పసుపురంగు ఉన్నవాటిని మాత్రమే తీసుకోవాలని స్వంత వాహ నాలను వాడి వాటికి అద్దె చెల్లింపులు సరికావని అన్నారు. ఈ సమావేశంలో కమీషన్ వర్మ ఇతర మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రజాస్వామ్య వస్థలో పోలీసులే కీలకం

ఎన్నుకుంటారు. ఎమ్మెల్యే ఒక సమస్య తీసుకొచ్చినప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలి. సమస్య ఉందని ఎవరైనా మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధను ఓపిగ్గా వినాలి. సానుకూలంగా వింటే 50శాతం సమస్య పరిష్కారమైనట్లే. ఉండవల్లిలోని కాల్మనీ అంశంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఏ పార్టీవారున్నా విడిచిపెట్టొద్దని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు ఉంటే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయవాడలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణమని వ్యాఖ్యానించారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగును నియంత్రించేలా చర్యలు చేపట్టాలి. స్థానిక గిరిజనులకు ఉపాధి కల్పించాలి. ప్రస్తుతం విశాఖ జిల్లాలోని 6 మండలాల్లో, తూర్పు గోదావరి జిల్లాలోని రెండు మండలాల్లో గంజాయి సాగవుతోంది. గంజాయి సాగును రెవెన్యూ, పోలీసు, అటవీ, ఎక్సైజ్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా అరికట్టే ప్రయత్నం చేయాలి. దీనిపై పోలీసు నిఘావిభాగం, గ్రేహౌండ్స్ విభాగం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి. గంజాయి సాగును నిరోధించేందుకు కొత్త తరహా ప్రణాళికలు తయారుచేయండి. కాఫీ సాగును ఎక్కువగా ప్రోత్సహించాలి అని సీఎం సూచించారు.

***రౌడీయిజం, ఫ్యాక్షనిజంపై కఠినచర్యలు తీసుకుంటాం***
***డీజీపీ గౌతమ్ సవాంగ్***

డీజీపీ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యల్ని వివరించారు. ఎన్నికల తర్వాత గుంటూరు, రాయలసీమ జిల్లాల్లో రాజకీయ గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరత ఉందని, 12,198 మంది సిబ్బంది అవసరమని చెప్పారు. విభజన హామీల మేరకు కొత్తగా ఆరు ప్రత్యేక పోలీసు బెటాలియన్లు, రెండు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్లు రావాల్సి ఉందని తెలిపారు. పోలీసులకు వారాంతపు సెలవులు అమలు చేయడంపై ముఖ్యమంత్రికి డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రత పటిష్ఠం చేస్తామని, రౌడీయిజం, ఫ్యాక్షనిజంపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులకు నియమ నిబంధనలపై అవగాహన కల్పిస్తామని, గుంటూరు, కృష్ణా, కర్నూలు, విశాఖలో అధికంగా కేసులు నమోదయ్యాయని తెలిపారు. శాంతిభద్రతల పరిక్షణలో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు.

***ప్రజావేదిక భవానికి చట్టపరమైన అనుమతులు లేవు***
***నదీ పరిరక్షణ చట్టానికి తూట్లు పొడిచారు***
***అక్రమ నిర్మాణాల కూల్చివేయాల్సిందే***

అక్రమంగా నిర్మించిన భవనంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటున్నారని ఏపీ సీఎం జగన్ అన్నారు. రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఇవాళ మనం కూర్చున్న భవనం అక్రమంగా నిర్మించిందే. ప్రజావేదిక భవనానికి చట్టపరమైన అనుమతులు లేవు. నదీ పరిరక్షణ చట్టానికి తూట్లు పొడిచి నిర్మించారు. ఈ భవనం పక్కనే మాజీ సీఎం చంద్రబాబు ఉంటున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించారు. సుపరిపాలన అంటే ఇదేనా.. అక్రమంగా నిర్మించిన భవనాల్లో నివసించడమా? అక్రమ నిర్మాణాల కూల్చివేత ఈ భవనంతోనే ప్రారంభమవుతుంది. ప్రజావేదిక నుంచి మొదలు పెట్టి ఈ రోడ్డంతా క్లీన్ చేస్తాం. రోడ్డు వెంట ఉన్న ఆక్రమణలన్నీ తొలగిస్తాం అని జగన్ స్పష్టం చేశారు.

***బాక్సైట్ తవ్వకాల జీవోలు రద్దుచేస్తాం***

రాష్ట్రంలో బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన జీవోలను రద్దుచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి జగన్ వెల్లడించారు. గిరిజనులు వద్దన్నప్పుడు తవ్వకాలు ఎందుకు చేయాలో అర్థంలేదన్నారు. మైనింగ్ జరగకపోతే రాష్ట్రానికి వచ్చిన నష్టమేమీ లేదని ప్రజావేదికలో రెండోరోజు జరిగిన ఐఏఎస్, ఐపీఎస్ల సదస్సులో సీఎం అన్నారు. యువకులు మావోయిస్టులుగా మారకుండా గిరిజన ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజనుల జీవనోపాధికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని, నెలకోసారి అన్ని శాఖల అధికారులూ మావోయిస్టు ప్రాంతాల్లోకి వెళ్లాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి సేవలందుతున్నాయన్న భావన గిరిజనుల్లో కలగాలన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించి వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు.

***అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే సాయం అందాలి***

అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే సాయం అందించేలా చూడాలని జగన్ ఆదేశించారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం, బాధితులు, సీఐడీ అధికారులతో భేటీ అవుతానని చెప్పారు. అగ్రిగోల్డ్ ఆస్తుల స్వాధీనం వేగంగా జరగాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అగ్రిగోల్డ్ యాజమాన్యానికి చెందిన విలువైన ఆస్తులపైనా దృష్టిపెట్టాలన్నారు.

## భద్రత, పటిష్టత, సంఘటిత భారతావని మా లక్ష్యం

అంకితమని 2014లో చెప్పడం జరిగిందని, కనీస అవసరాల కోసం రాజీపడుతూ, నిరంతర పోరాటం చేసే సగటు మనిషి పరిస్థితిని తాము మెరుగుపరచామని, ఇదే సమయంలో అభివృద్ధి పంథాను, ఎజెండాను వీడలేదని ప్రధాని చెప్పారు.

ప్రజావిశ్వాసం చూరగొనడం కంటే పెద్ద విజయం ఏదే లేదని మోదీ అన్నారు. ఎన్నికలంటే గెలుపు, ఓటముల దృష్టితో చూస్తారని, తనకు మాత్రం 130 కోట్ల మంది భారతీయుల కోసం పనిచేయడం, వారి జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడమే సంతృప్తినిస్తుందని చెప్పారు. ప్రజావిశ్వాసం పొందడమే అది పెద్ద గెలుపని అభివర్ణించారు. దేశ ప్రజలు సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకుందని, దేశానికి మంచి జరగాలనే ప్రజల కోరిక 2019 లోక్సభ ఎన్నికల్లో ప్రతిబింబించిందని అన్నారు. ఈ స్ఫూర్తి అద్భుతమని అభివర్ణించారు.

ఈ దేశ ఓటర్లు ఎంత తెలివైన వారో ఈ ఎన్నికల్లో నిరూపితమైందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. తమ కన్నా దేశం ముఖ్యమని భావించి బీజేపీని గెలిపించారని ఆయన అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా మోదీ మాట్లాడుతూ తమపై భరోసా ఉంచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశం కోసం అందరితో కలిసి పని చేస్తామని, విపక్షాల విలువైన సలహాలు స్వీకరిస్తామని అన్నారు.

దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం. ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొన్నాం. మన పనితీరును జనం మెచ్చుకుంటే అంతకు మించిన సంతోషం ఉండదు. మొన్నటి ఎన్నికల ఫలితాల తర్వాత అలాంటి సంతోషమే నాకు కలిగింది. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో గెలుపోటములు ముఖ్యం కాదు అని పార్లమెంట్లో మోదీ ఉద్ఘాటించారు.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

సదరు అధికారి నగదుకు బదులు భూమి రిజిస్ట్రేషన్ చేయించుకుంటుండగా పట్టుకున్నారు. సహకార శాఖ రిజిస్ట్రార్ మల్లిఖార్జున రావు తన దగ్గరికి వచ్చిన ఓ వ్యక్తి నుంచి రూ.2కోట్లు లంచం డిమాండ్ చేశాడు. అదీ నగదు రూపంలో కాకుండా భూమి రిజిస్ట్రేషన్ కి ఒప్పందం చేసుకున్నారు. బాధితుడి సమాచారంతో ఏసీబీ అధికారులు విశాఖ టర్నర్ ఛౌల్ట్రీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ భూ రిజిస్ట్రేషన్ సమయంలో వలపన్ని పట్టుకున్నారు.

## చారిత్రాత్మక భవనాల్ని కూల్చొద్దు!

భవనాలు కూల్చివేయకుండా ఆదేశాలు జారీ చేయాలని సామాజిక కార్యకర్త సార్వత్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపైనా శుక్రవారమే విచారణ జరిగే అవకాశం ఉంది.

## రైతు బాంధవుడు జగన్

అందరూ చెబుతారు కానీ.. సీఎం వైఎస్ జగన్ ఆ దిశగా పాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. నవరత్నాలను ప్రకటించడమే కాదు అదే ఖురాన్, బైబిల్, భగవద్గీతగా నమ్ముతూ సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. రైతులకు పగటి పూట 9 గంటల కరెంట్, స్థిరీకరణ నిధి, ఇన్సూరెన్స్ వంటివి చేపట్టి రైతులకు భరోసా కల్పిస్తున్న సీఎం జగన్కు రైతులను రుణపడి ఉంటారన్నారు. వైఎస్సార్ కోరుకున్నట్లు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చేందుకు అడుగులేస్తున్న సీఎం జగన్కు అందరూ సహకరించాలని కోరారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్సిగ్నల్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు హైకోర్టు ధర్మాసనం గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. వార్డుల విభజన, రిజర్వేషన్లు, ఇతర ప్రక్రియలకు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు గడువు ఇచ్చింది. 119 రోజుల లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది. ఆ తర్వాత 30 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## సుధాకర్ పైప్స్ అధినేత సత్యనారాయణ కన్నుమూత



హైదరాబాద్: ప్రముఖ వ్యాపారవేత్త, సుధాకర్ పైపుల సంస్థ అధినేత మీలా సత్య నారాయణ కన్ను మూశారు. అనారోగ్యంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. గతంలో ఆయన సూర్యాపేట పురపాలక సంఘానికి ఛైర్మన్గానూ పనిచేశారు.

జవాబుదారితనంతో

# పోలీస్ వ్యవస్థ పనిచేయాలి

### రూరల్ సిఐ అప్పలనాయుడు



నర్సీపట్నంః నర్సీపట్నం రూరల్ సిఐగా విధుల్లో చేరిన కె.అప్పలనాయుడును సమాచార హక్కు చట్టం ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ మెంబర్ దొండ చిన్న అప్పారావు, నర్సీపట్నం వైసిపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కిల్లాడ లావరాజు, పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిటీ మెంబర్ దొండ చిన్న అప్పారావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వారి యొక్క బాధ్యులను గుర్తించి సకాలంలో న్యాయం చేకూర్చే పారదర్శకత, జవాబుదారితనంతో పోలీస్ వ్యవస్థను ప్రజల మనసులో ప్రతిష్టించి పోలీసు వ్యవస్థకు పేరు ప్రఖ్యాతలు చేకూర్చగలరని, సామాన్య మానవునికి కూడా సత్వర న్యాయం అందించాలని కోరామన్నారు. గతంలో నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాగా పని చేశారని, సిఐగా పదోన్నతి పై పాడేరు బదిలీపై వెళ్లి మళ్లీ నర్సీపట్నం రూరల్ సిఐగా రావడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. వీరితో పాటు నడిగట్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలని ధర్నా



నర్సీపట్నంః రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలో పసువులబంద, జీలుగులోవ, కళ్యాణపులోవ శివారు దిబ్బపాలెం గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నం ఏపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ విద్యుత్ సౌకర్యం లేక ఆదివాసీ గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పసువులబంద గ్రామంలో గతంలో 20 కుటుంబాలు ఉండేవన్నారు. నేడు 8 కుటుంబాలకు చేరుకున్నాయని, జీలుగులోవలో 23 కుటుంబాలకు ఏడు కుటుంబాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ గ్రామాలు ఎత్తైన కొండల మధ్య జీవిస్తున్నారన్నారు. ఈ గ్రామాలకు కరెంట్, రోడ్లు, నీటి సౌకర్యం కల్పించకపోవడం వల్ల ఇతర గ్రామాలకు వెళ్లిపోతున్నారన్నారు. కరెంట్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి పూట ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీపాలు వెలిగించుకునేందుకు కనీసం కిరోసిన్ కూడా దొరకడం లేదన్నారు. రాత్రులు విష పురుగులు, సర్పాల వల్ల బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారన్నారు. కావున తక్షణమే ఈ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిఇఇ పీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గెమ్మెలి బాలరాజు, కొర్ర బాలరాజు, గెమ్మెల రాజు, గెమ్మెలి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవితం విజయానికి తొలిమెట్టు

### గీతం సదస్సులో జిమ్‌సర్ వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్



సాగర్‌నగర్ః యువతరం జీవితంలో లక్ష్యాలను చేరుకోవాలంటే క్రమశిక్షతో పాటు ఆరోగ్యవంతమైన అలవాట్లు, శారీరక వ్యాయామం విజయానికి తొలిమెట్టుగా భావించాలని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంగళవారం తేది:25-06-2019న ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రసంగించారు. యుక్త వయస్సులో అధిక శాతం మంది యువత క్రమపద్ధతిలేని ఆహారంపు అలవాట్లు, శారీరక శుభ్రతను పాటించక పోవడం, శారీరక శ్రమ లోపించడం వల్ల వివిధ రకాల రోగాలకు చేరువ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇంజనీరింగ్ వంటి కోర్సులలో ప్రవేశం పొందే వారు క్రీడలు, యోగ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ సింగిశెట్టి మాట్లాడుతూ వత్తిడులు ఉండటం కొంత వరుకు ఉపయోగకరమే అన్నారు.విద్యార్థులకు ఒత్తిడికి లోనైతే కలిగే అవాంఛనీయ పరిణమాలను ఆయన వివరించారు. అయితే పోటీ ప్రపంచంలో మార్కులకోసం, పరీక్షల సమయంలో, ఉద్యోగాన్వేషణలో వత్తిడులను జయించాలంటే వ్యాయామం, యోగ అనుసరణీయమన్నారు.

గీతం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని నలుగురూ మెచ్చే విధంగా మలచుకోవడానికి వివిధ యూత్‌క్లబ్‌లు, ఎన్.ఎస్.ఎస్ వంటివి ఎలా ఉపయోగ పడగలవో వివరించారు. కార్యక్రమం కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్జెడ్ నిబంధనలు ఉల్లంఘించిన కట్టడాలు కూల్చి వేయ్యాలి

డాబాగార్డెన్స్: విశాఖలో సిఆర్జెడ్ చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి ఆర్కే బీచ్ రోడ్‌లో ప్రముఖ హెూటల్‌తో పాటు భవన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ ఐక్య వేదిక మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట ప్రదర్శనను నిర్వహించింది. ఈ సందర్భంగా ఐక్య వేదిక చైర్మన్ జె.టి.రామారావు మాట్లాడుతూ ఆర్కే బీచ్ రోడ్‌లో ప్రముఖ హెూటల్ భవన నిర్మాణంలో 25 రకాల పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిందని ఉమ్మడి హైకోర్టు 5 సార్లు, సుప్రీం కోర్టు రెండుసార్లు హెూటల్‌ను కూల్చివేయాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ జీవీఎంసీ, విఎంఆర్డిఏ కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల నేత వసంతరావు, ఆప్ పార్టీనేత షేక్ నాగూర్, జేఏసీ నాయకులు కె.రామచంద్రమూర్తి, ఎం శకుంతల, హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన వరి విత్తనాలు పంపిణీ చేయాలి

### సిపిఎం డిమాండ్



విశాఖ సిటీః జిల్లాలో రైతులకు అవసరమైన వరి విత్తనం పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా రైతులు వినియోగించని విత్తనాలు సరఫరా చేయడం సరికాదని పేర్కొంది. నారు మడులు సిద్ధంచేసుకోవాల్సిన సమయంలో విత్తనాల కోసం రైతు వెతుక్కొనే పరిస్థితులు ప్రభుత్వం కల్పించడం విచారకరం.

జిల్లాలో ఖరీఫ్‌లో 1,02,312 హెక్టార్లలో వరి పంట సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా. దీని ప్రకారం విత్తనాలు ప్రభుత్వం సమకూర్చకపోవడం బాధాకరం. 1,02,312 హెక్టార్లకు 76వేల క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరముంది. కానీ ప్రభుత్వం జిల్లాకు 27,205 క్వింటాళ్ల వరి విత్తనాలు కేటాయించింది. కేటాయించిన విత్తనాలు రైతులకు పంపిణీ జరగడంలేదు. రైతులకు అవసరమైన ఆర్‌జిఎల్ విత్తనాలు సరిపడా పంపిణీ చేయాలి. 1001 విత్తన సరఫరాను ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులు ప్రయివేటు విత్తన వ్యాపారుల నుంచి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఆర్‌జిఎల్ విత్తనాలు 10వేల క్వింటాళ్లను జిల్లాకు కేటాయించినప్పటికీ ఇంతవరకు 1748 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరాచేశారు. గతేడాది కరువు, పెథాయ్ తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిగణనలోకి తీసుకొని విత్తనాలు సరఫరా చేయాల్సివుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవతీసుకొని రైతులకు అవసరమైన సరిపడా నాణ్యత కల్గిన విత్తనాలను పంపిణీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

# గిరిజనులకు నష్టం కలిగించే పని ప్రభుత్వం చేయదు

అరకుః నియోజకవర్గం కేంద్రం అరకులోయ స్థానిక ఏపీ టూరిజం గోష్టి సమావేశ మందిరంలో మంగళవారం విలేకరుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుకు నూతన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నష్టం కలిగించే పనులు ఏది కూడా ప్రభుత్వం చేయదని అందుకే బక్సైట్ జీవో నెంబర్ 97 ను పూర్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసినట్టు ప్రకటించారన్నారు ఏ పనులు చేయాలన్న ప్రజలకి నష్టం కలిగించే చేయబోదని ఆయన చెప్పారు బాక్సైట్ వెలికితీస్తే గిరిజన ప్రాంతం పూర్తిగా నాశనం అవుతున్నాయి అందుకే ప్రత్యేక చర్యలు వాకర్ తప్పకుండా చేపట్టి ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోష కారణం అని ఆయన చెప్పారు

అరకు ప్రాంతాన్ని ఓ మోడల్ హబ్ గ తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతగానో ఆశిస్తుంది అని ఆయన చెప్పారు అరకు ప్రాంతం అన్ని రకాలుగా అనుకూలమైన ప్రదేశం కావడంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మరింత అభివృద్ధి చేసి అరకు అందాలను తిలకించేందుకు వస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు ఈ ప్రాంతంలో మరెన్నో సందర్శ ప్రాంతాలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించకపోవడం తోనే అభివృద్ధికి నోచుకోని ఉందని సందర్శ ప్రాంతాలను గుర్తించి వాటిని మరింత ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు కల్పించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు అలాగే అరకులోయలో జ న ప్రాతిపదికగా కాంప్లెక్స్ నిర్మాణం కు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓలతో చర్చించమని వాటి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతుందన్నారు అలాగే నాబార్డ్ నిధులతో స్టార్ హోటల్స్ నిర్మాణంకు చర్యలు చేపట్టామని స్థల సేకరణ చేసి నిర్మాణ పనులు ప్రారంభం కాబోతోందని అవన్నీ నిర్మిస్తే స్థానిక నిరుద్యోగులకు ఎంతో మంది యువతీ యువకులకు ఉపాధి కల్పించే అవకాశం వస్తుందన్నారు అలాగే అరుకు పెద్దబయలు మండలాల్లో రూరల్ మార్ట్ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కు శ్రీకారం చుట్టారన్నారు 19 .17 లక్షల ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో ప్రతి వారపు సంతల్లో వ్యాపారస్తుల సౌకర్యార్థం కోసం షెడ్లు నిర్మాణంకు నిధులు మంజూరు అయ్యాయని పార్టీ నిర్మాణ పనులు త్వరలోనే జరగబోతుంది అన్నారు అలాగే నూతనంగా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు చెరదిసెందుకు గ్రామ వాలంటీర్లను ఎంపిక చేయబోతున్నారు వారిద్వారా ఇటువంటి కరప్షన్ లు జరగకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా చెప్ప వచ్చు అన్నారు ప్రజల సహకారంతో ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు సాగుతా యు అన్నారు. నవరత్నాలతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందరికీ మేలు చేకూరుస్తుందని 9 అంశాలన్నీ అమలు చేయు చేయబోతున్నారు గిరిజన ప్రాంతంలో సౌకర్యాలు అంతంత మాత్రమే ఉందని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా నాయకులుగా ఎన్నుకోబడ్డ మని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసినట్లు చెప్పారు విద్య వైద్యం రహదారులు మంచినీరు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతో ఉందని ఆయన చెప్పారు

ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి వస్తే వాటి పరిష్కారం మా వంతు కృషి చేస్తామన్నారు. నాపై నమ్మకం తోనే ఎమ్మెల్యే గెలిపించారని ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాసేవకే నేను అంకితం అవుతానని ఆయన చెప్పారు.

# విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు

మాకవరపాలెం : మండల కేంద్రంలో మంగళవారం నుంచి విత్తనాలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని మండలాల్లో ఇప్పటికే విత్తనాలను పంపిణీ ప్రారంభించారు. అయితే మాకవరపాలెం మండలానికి సంబంధించి ఆలస్యంగా మంగళవారం విక్రయాలు ప్రారంభించారు. దీంతో ఉదయం 6 గంటల నుంచే రైతన్నలు భారీ ఎత్తున చేరుకున్నారు. మండలం నుండి పలు గ్రామాలకు చెందిన వారు ఒక్కసారిగా రావడంతో తీవ్ర రద్దీ, తోపులాట జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అదుపు చేశారు. అయితే ప్రధానంగా ఆర్‌జిఎల్ విత్తనాల కోసం రైతులు ఎగబడుతున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఎ.హేమ మాట్లాడుతూ ఆర్‌జిఎల్ 1061, 1064, సాంబమసూరి, సోనామసూరి, స్వర్ణ, 1156 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బయోమెట్రిక్ విధానంలో అందజేస్తామన్నారు. రైతుల భూములు ఆన్‌లైన్ అయి ఉండటంతో పాటు ఆ భూమికి నంబరు అనుసంధానం జరిగి ఉండాలని పేర్కొన్నారు.

### ఆర్టీసి కాంప్లెక్స్‌లో ప్రైవేటు వాహనాల జోరు

యలమంచిలి రూరల్ః యలమంచిలి ఆర్టీసి కాంప్లెక్స్‌లోకి ప్రైవేటు వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ఆర్టీసి బస్‌లకు మాత్రమే ప్రవేశం ఉన్న స్టాండ్‌లో ఉదయం, రాత్రి సమయంలో ప్రైవేటు వాహనాలు యధావిధిగా తిరుగుతున్నాయి. బస్సులు వచ్చే సమయంలో కూడా ప్రైవేటు వాహనాలను నిలుపు చేస్తున్నారు. కాంప్లెక్స్ ప్లాట్‌ఫారం వద్ద కారులు నిలుపు చేస్తున్నా ఆర్టీసి అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ద్విచక్ర వాహనదారులు, కొందరు ఆటోలు, సైతం స్టాండ్‌లో నుంచే రాకపోకలు సాగిస్తున్నారు.

దీని వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసి కాంప్లెక్స్‌లోకి ప్రైవేటు వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వైఎస్.జగన్ స్వర్ణయుగం మొదలైంది

- మేనిఫెస్టోలో చెప్పినదే అమలు చేస్తున్నారు
- బీసీ, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు రిజర్వేషన్ అమలు
- మేము పాలకులం కాదు సేవకులం అని చెప్పిన సీఎం
- పోలీసులకు వారాంతపు సెలవులిచ్చిన ఏకైక ప్రభుత్వం
- ప్రతిపక్షాన్ని సైతం కక్ష వహించక గౌరవిస్తోంది
- రైతు బంధు జగన్మోహన్ రెడ్డి
- నగర వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ




విశాఖ సిటీః ఒకప్పుడు ఆంధ్రరాష్ట్రంలో ఒక టంగుటూరి ప్రకాశం పంతులు ఉండేవారు. ఒక ఎన్.టి రామారావు ఉండేవారు. ఒక వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉండేవారని ఏ విధంగా ఈ రోజు మనం చెప్పుకుంటున్నామో అదేవిధంగా మరో వందేళ్ల తర్వాత కూడా ఈ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అనే ఒక ముఖ్యమంత్రి ఉండేవారు, ఆయన స్వర్ణయుగంలాంటి పరిపాలన అందించారు అని చెప్పి ప్రజలు చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైస్.జగన్ స్వర్ణయుగం మొదలైందని ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ అన్నారు. గత పాలకులు వందలు హామీలు ఇచ్చి ఆ తరువాత మేనిఫెస్టోలు మాయం చేసిన ఘనులు అని, కానీ వైఎస్ జగన్ తన మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిర్ణీత సమయానికంటే ముందే నెరవేరుస్తు తన మార్క్ పరిపాలనను చూపిస్తున్నారని దానికి ఉదాహరణ పదవుల్లోనూ, నామినేటెడ్ వర్క్సులోను, టెండర్లులోను బీసీ, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు 50% రిజర్వేషన్ ఇస్తానన్న అయన తన ప్రభుత్వంలో తోలి కాబినెట్ సమావేశం కంటే ముందు ఆ హామీని అమలు చేస్తూ దేశంలోనే ఎక్కడ లేని విధం తన మంత్రివర్గంలో బీసీ, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు 60% అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే ఏడాది మే నెలలో రైతన్నలకు ఇవ్వాల్సిన రైతు భరోసా సాయాన్ని 12,500/- రబి సీజన్ కోసం ఈ ఏడాది అక్టోబర్ నెలలో ఇస్తానని ప్రకటించిన రైతు బంధు జగన్ మోహన్ రెడ్డి , గత పాలకులు రేషన్ కోసం ప్రజలను పరేషాన్ చేస్తే వై.ఎస్ జగన్ ప్రభుత్వం రేషన్ కోసం ప్రజలు కనీసం క్యూలో కూడా నిలబడకూడదు ప్రభుత్వ పథకం ఏదైనా నేరుగా లబ్దిదారుని ఇంటికి డోర్ డెలివరీ చేసేటందుకు వీలుగా ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామా వాలంటీర్, ప్రతి రెండు వేల మంది నివాసం ఉండిన చోట ఒక గ్రామా సచివాలయం ఏర్పాటుతో పరిపాలన వికేంద్రీకరణ ద్వారా సత్వర సేవలు మరియు ఫలితాలు రాబట్టే దిశగా అయన ప్రభుత్వం అడుగేస్తుందని. అలానే ప్రతి సోమవారం గ్రివెన్సెలో రసీదులు ఇచ్చి టైం బౌండ్ పెట్టాలి అనే పద్దతితో అధికారుల్లో జవాబుదారీతనాన్ని మరింత పెంపొందిస్తూ ప్రజలకి మెరుగైన సేవలు అందించే దిశగా అడుగులు వేస్తూ మేము పాలకులం కాదు సేవకులం అని చాటిచెప్తున్నారు అని కొండా రాజీవ్ గాంధీ కొనియాడారు .ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతినెలలో మూడో శుక్రవారం క్రింది స్థాయి అధికారుల సమస్యలకోసం కేటాయించడం, ప్రతి వారానికి ఒకరోజు హాస్టల్స్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఐఏఎస్ లు నిద్ర ఆకస్మిక తనికీలు, ఉగాది నాటికీ 25. లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ, పోలీసులకి వారాంతపు సెలవు, ఆశ వర్కర్లకు10,000కి జీతాలు పెంపు, పారిశుధ్య కార్మికులకు 18000కి జీతాలు పెంపు, అలాగే గౌ గిరిజన శాఖ మాత్యులు గిరిజన హెల్త్ కమిటీ వర్కర్ల జీతాలు 400నుండ 4000కు పెంపు. అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి తల్లికి జనవరి 26. నుండి చెక్కులు పంపిణి.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు చేశారు.

వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నెల రోజులు తిరగకముందే ఇంత ఉవ్వెత్తున పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా ఒక పక్క, మరో పక్క ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే అది ఎంతటి పెద్దవారైనా సామాన్యుడైన ఒకే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని చెప్పటానికి ఉదాహరణగా కరకట్ట మీద గత ప్రభుత్వం కట్టిన అక్రమ కట్టడం ప్రజావేదికను తొలగించాలని ఆదేశాలు ఇస్తే అదేదో కక్ష సాధింపు చర్య అన్నట్టు తెలుగుదేశం పార్టీ వారు మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేయడం నిజంగా హేయనీయం అని, ప్రతిపక్ష పార్టీ పై కక్ష సాధించాలనేటువంటి ఆలోచన ఇసుమంత కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి గానీ లేదు అని చెప్పి సందర్భంగా స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఒకవేళ మేమే గనక అటువంటి చర్యలకు దిగాలన్న ఆలోచన చేస్తే ముందు కూలిపోయేది ప్రజా వేదిక కాదు చంద్రబాబు నాయుడు గారి ప్రతిపక్ష హెూదా అన్న సంగతి తెలుగుదేశం పార్టీ వారు గుర్తుపెట్టుకోవాలని కొండ రాజీవ్ గాంధీ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు యువశ్రీ, బోణి శివ రామకృష్ణ, షరీఫ్, శశికళ, కాళిదాస్ రెడ్డి, నడిగట్ల ఆనంద్ బాబు, కల్చరల్ విభాగం మారుతి ప్రసాద్, విజయ, ఎన్ రమేష్, బొడ్డేటి ప్రసాద్, శ్రీదేవి వర్మ, సూర్య ప్రసాద్, చిన్న , చొక్కర శేకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## రాత పుస్తకాలు వితరణ

రావికమతం : చోడవరం సపోర్టు అండ్ ఇసిస్టెన్స్ ఫర్ వీడి పీపుల్ ఆధ్వర్యంలో చిలకవానిపాలెం ఎంపి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.5వేల విలువ గల పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సంస్థ సభ్యులైన ఈ పాఠశాల ఉపాధ్యాయులు వైడిజి.సాగర్ చొరవతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు రాపేటి శివ, ఉపాధ్యక్షులు బి.పరదేశినాయుడు, కోశాధికారి వి.రవికాంత్, సిఆర్‌పి రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాపా తిరుపతిరావు, కసా భాస్కరరావు, చందక రాజేశ్వరరావు, వైడిజి.సాగర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక ఔషధాల నియంత్రణ, డ్రగ్స్ రహిత సమాజం కోసం

# ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి

### సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి



విశాఖ సిటీః జూన్ 26 తేది ఔషధాల దుర్వినియోగం మరియు చట్టవ్యతిరేక ఔషధాల సేవనం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం చట్ట వ్యతిరేక (మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు) ఔషధాలను ,ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టడం ద్వారా ఆరోగ్యంతో పాటు దేశ సామాజిక ఆర్థిక వ్యవస్థను ప్రజల ప్రాణాలను కాపాడాలన్నదే ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా సమాజంలో అనేక అక ృత్యాలకు పాల్పడడం వల్ల ఎందరో అమాయకులు బలికావడం జరుగుతోంది .డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కలిగించాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

డ్రగ్స్ తీసుకునే వారు తీవ్ర స్థాయిలో విస్తరించడం వల్ల ఎందరో అమాయకులు బలి అవుతున్నారు. కుటుంబాలు నాశనమవుతున్నాయి రోడ్డు ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయి యుక్తవయస్సులో పిల్లలు పెడదోవ పట్టకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు ఉంటుంది. చట్టవ్యతిరేక కార్యక్రమాలు అంటే ఏమిటి? వాటి వల్ల జరిగే అనర్థాలు ఏమిటి? అనే విషయాలపై ప్రత్యేక చర్చలు జరగాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

మాదక ద్రవ్యాలకి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్నిచేసింది. మత్తుమందుకు అలవాటుపడిన వారిని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చును. కావున డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, పి.మహమ్మ ద్ రఫి పిలుపు నిచ్చారు.

# విజయభాను సంపాదకీయం

## వరదలు.. నీటికి కటకట

ఇటీవలి కాలంలోనే భారీ వరదలు ముంచెత్తిన చెన్నై నగరం ఇప్పుడు నీళ్ళు లేక కటకటలాడటం పాలకుల అసమర్థతకు ప్రత్యక్ష ఉదాహరణ. ఎండలు మండిపోతున్నాయి. రుతుపవనా లు ఆలస్యమై 200 రోజుల పాటు సుదీర్ఘమైన ఎండకాలం తట్టుకోలేక చెన్నై నగర ప్రజలు అల్లాడిపోతున్నారు. గతవారం వర్షపు జల్లులు పడినా నీటి బాధ నుంచి విముక్తి లేదు. నగరంలోని ఐటీ సంస్థలు నీళ్ళు లేక ఉద్యోగస్తులు తమ వెంట నీళ్ళు తెచ్చుకోవాలని లేదా ఇంటినుంచే పనిచేయాలని ఆదేశాలు జారీచేశాయి. ఒక్క చెన్నై నగరమే కాదు, తమిళనాడు అంతటా ఇదే గడ్డు పరిస్థితి. వానలు లేవు కనుక నీళ్ళు లేవని చెప్పదలుచుకుంటే ఇక ప్రభుత్వాల అవసరమే లేదు. చెన్నైకి నీటి కొరత కొత్తగా ఏర్పడిన పరిస్థితి కాదు. గత ఐదేండ్లుగా నీటి కొరత పెరుగుతూనే ఉన్నది. అయినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. చెన్నై నగరానికి వరదలు రావడానికి ఏ కారణా లు దోహదపడ్డాయో, అవే ఇప్పుడు నీటి కొరత ఏర్పడటానికి కూడా కారణం. నగర అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా సాగలేదు. ఇష్టారీతిన రియల్‌ఎస్టేట్ వ్యాపారం సాగింది. నీటి ప్రవాహాలను, జలాశయాలను గుర్తించి పరిరక్షించాలనే సోయి లేకపోవడం వల్ల ఏర్పడిన దుస్థితి ఇది. నీటి ప్రవాహాలకు అడ్డంగా కట్టడాలు వెలిశాయి. భారీ వర్షాలు పడితే వాటిని నిలువచేసే జలాశయా లు కబ్జా అయ్యాయి. ఇంకా మిగిలి ఉన్న జలాశయాలు కూడా నీటి ప్రవాహాలు లేక ఎండిపోయాయి. దీంతో భూగర్భ జలాలు కూడా అడుగంటాయి. ఇది ఒక చెన్నై నగర పరిస్థితే కాదు. దేశంలోని నగరాలన్నిటి పరిస్థితి ఇదేవిధంగా ఉన్నది. నగర ప్రణాళికల్లో విప్లవాత్మక మార్పులు రాకపోతే రాబోయే రోజులు దారుణంగా ఉంటాయనడానికి చెన్నై నగర పరిస్థితి ఒక హెచ్చరిక. మన దేశంలో చరిత్రలోనే అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనబోతున్నదని నీతి ఆయోగ్ తన నివేదికలో హెచ్చరించింది. 2020 నాటికి 21 నగరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలిపింది. ఈ 21 నగరాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలు కూడా ఉండటం గమనార్హం. నీటి వనరుల నిర్వహణను మెరుగుపరుచుకోవాలని, అదీ తక్షణం చేపట్టాలని కూడా సూచించింది. నీటి లభ్యత ఉన్నదనే అనుకున్నా, ఐదో వంతు గ్రామాలకు మాత్రమే నల్లా కనెక్షన్లు ఉండటం గమనార్హం. చెన్నై నగరంలో నీటికొరత మూలంగా అక్రమంగా భూగర్భ జలాలు తోడి ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీళ్ళను అమ్ముకునే వ్యాపారం భారీగా సాగింది. ప్రతి మధ్యతరగతి కుంటుంబం వేలా ది రూపాయలను నీళ్ళ కోసమే ఖర్చుచేయాల్సి న పరిస్థితి ఏర్పడ్డది. నీటి కొరత వల్ల తీవ్రంగా బాధలు పడ్డది ఈ డబ్బులు చెల్లించలేని అట్టడుగు ప్రజలు. ఒక దశలో డబ్బు పెట్టినా నీళ్ళు దొరుకడమే కష్టమైన పరిస్థితి. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. అసలు నీటి సమస్యే లేదని కూడా ప్రభు త్వ పెద్దలు మాట్లాడారు. పరిస్థితి దిగజారుతు న్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని న్యాయస్థానం చీవాట్లు పెట్టింది. వానలు పడుతాయి కదా అనే భరోసా తప్ప, స్వతహాగా నీటి కొరత తీర్చడానికి ప్రభుత్వం సిద్ధపడలేదని తప్పుప ట్టింది. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానానికి సమర్పించిన నివేదికను పరిశీలించినా పాలకుల అసమర్థత తెలిసిపోతుంది. చెన్నైలో 201 జలాశయాలు ఉంటే వాటిలో ఐదింటిని మాత్రమే పునరుద్ధరించినట్టు రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడించింది. దూపయినప్పుడే బాయి తవ్వుడు మొదలుపెట్టినట్టు- నీటి కొరతను అధిగమించడానికి ఐదు వేల కోట్ల రూపాయల సహాయం చేయాలని రాష్ట్ర ప్రభు త్వం కేంద్రాన్ని కోరడం ఆశ్చర్యకరం. నిధులతో తక్షణం నీళ్ళు రావు. మొదటినుంచి ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాల్సింది.దేశవ్యాప్తంగా నీటి లభ్యతపై కేంద్ర జల సంఘం వివరాలు భీతి గొలిపేవిగా ఉన్నాయి. దేశంలోని 91 ప్రధాన జలాశయాలలో 80 శాతం సాధారణం కన్నా తక్కువ నిలువ కలిగి ఉన్నాయి. ఇందులో పదకొండు జలాశయాల్లో అసలు నీరే లేదు. ఇప్పటివరకు వర్షపాతం 39 శాతం మాత్రమే ఉన్నది. ఇవన్నీ తాజా గణాంకాలు. గతేడాది నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ఇప్పటికైనా గమనించదగినది. మన దేశంలో చరిత్రలోనే అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనబోతున్నదని నీతి ఆయోగ్ తన నివేదికలో హెచ్చరించింది. 2020 నాటికి 21 నగరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలిపింది. ఈ 21 నగరాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలు కూడా ఉండటం గమనార్హం. నీటి వనరుల నిర్వహణను మెరుగుపరుచుకోవాలని, అదీ తక్షణం చేపట్టాలని కూడా సూచించింది. నీటి లభ్యత ఉన్నదనే అనుకున్నా, ఐదో వంతు గ్రామాలకు మాత్రమే నల్లా కనెక్షన్లు ఉండటం గమనార్హం.



ఆర్టీసీ లో వైస్సార్ ఆర్టీసీ మాజ్దూర్ యూనియన్ బోలోపేతనికి కృషి చేస్తామని కొరడా విజయబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ను కలిశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్మిక పక్షపతి అని చెప్పారు. కార్మికులు అందురు తమ యూనియన్ అందరించడం వలన కార్మికులకు మంచి భవిష్యత్తు వస్తుంది అని చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వంలో విలీనం వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తగు ఆదేశాలు జారీచేశారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి. పి.రావు, రీజినల్ కార్యదర్శి బి.ఎల్.రావు సభ్యులు నాయుడు, రెడ్డి బి.ఎ. రాజు, ఎ. వి.వి.ఎస్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడిమాంబ మహోత్సవాలు ప్రారంభం



ములగాడ: జీవీఎంసీ 49 వార్డు పరిధిలో కాకర్ల లోవ గ్రామంలో శ్రీ మరిడిమాంబ మహోత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభించారు ఈ ఉత్సవాలు లు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా మూడు రోజులపాటు ఈ మహోత్సవాలు జరుపుకుంటామని ఆలయ ధర్మకర్త అర్బన్ జిల్లా తెదేపా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల నర్సింగ్ రావు అన్నారు ముందుగా ఈరోజు తెల్లవారుజామున ఆలయం వద్ద భక్తులు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఇదేవిధంగా ఈరోజు పుట్ట బంగారాన్ని తీసుకొనివచ్చి అమ్మవారి సమర్పించడం రెండో రోజు అమ్మవారి ఘటాలతో పురవీధుల్లో ఊరేగిస్తారని మూడవరోజు అంగరంగ వైభవంగా మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగిస్తూ అమ్మ వారిని అనుపు కార్యక్రమాన్ని చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## అవినీతిని సహించేది లేదు

### యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబురాజు)



అచ్యుతాపురం : అవినీతిని సహించేది లేదని ఎవరు అవినీతికి పాల్పడిన అధికారులతో పాటు వైసిపి నాయకులు , కార్యకర్తలని ఉపేక్షించమని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు రాజు ) హెచ్చరించారు . మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో మూడు పంచాయతీలకు ఎమ్మెల్యే కన్నబాబురాజు ట్రాక్టర్లను పంపిణి చేశారు .ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అద్యక్షలు లాలం రాంబాబు , మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ ,వైసిపి నాయకులు నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి ,దేశంశెట్టి శంకర్ , వాసుపల్లి శ్రీనివాసరావు ,చేపల వెంకటరమణ ,చేపల శ్రీరాములు ,గండిబోయిన వెంకట్ తదితరులు ఉన్నా రు .

## ఒంగోలు ఘటనపై సీఎం జగన్ ఆరా

అమరావతి: ప్రకాశం జిల్లా ఒంగోలులో బాలికపై సామూహిక అత్యాచారం ఘటనపై ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరా తీశారు. కలెక్టర్లు, ఎస్పీల సదస్సు సందర్భంగా ఈ ఘటనపై సీఎం ప్రస్తావించగా.. ప్రకాశం జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లోగా నిందితులను పట్టుకున్నామన్నారు. బాధిత బాలిక కుటుంబానికి పరిహారం ఇవ్వాలని హోంమంత్రి సుచరితను ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో స్పందించిన హోంమంత్రి రూ.5లక్షలు ఇస్తామని తెలిపారు. పరిహారం విషయంలో ఉదారంగా ఉండాలని ఈ సందర్భంగా జగన్ సూచించారు. ప్రజావేదికలో రెండు రోజుల పాటు కొనసాగిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సు నేటితో ముగిసింది.

## కవి సమయం

### చిరస్మరణీయుడు

ఇదేం కర్మమో!
సృష్టి మర్మమో!
మట్టైపోయావు
మేధావియైన
ఓ మహామనిషి
నీ జ్ఞాపకాల సంతతి మిగిల్చిపోయావు
ఓ మహామనిషి-నీవు చిరస్మరణీయుడవు ...॥ఇదేం॥
సిరి-పురం సంతతిలో స్వామీ!...అప్పల నామధేయుడవై జన్మించె
సరాళి-పురంన ఉపాధ్యాయుడవై,
విజ్ఞాన సంపద విత్తనాలు
విస్తీరణముగా వెదజల్లినావు
దేశ-దేశాలలో నీ శిష్యులు
మహావృక్షాలై - ఫల సంపదలు అందిస్తుంటే;
అందుకోలేనంత సుదూర తీరాలకు ఎగసినావు
ఓ మహామనిషి- నీవు చిరస్మరణీయుడవు... ॥ఇదేం॥
'కన్నీటి పర్వం' అంటే ఏమిటో!
నీ మరణం రోజు తెల్పావు
'తీపి-చేదు జ్ఞాపకాలు'
నీ కడుమ రోజు తెల్పావు
నన్నుమైమరచి మీ జీవితాలు
వరవడి దిద్దుకొమ్మని
నీ ముక్కడుము రోజు తెల్పావు
ఓ మహామనిషి-నీవు చిరస్మరణీయుడవు... ॥ఇదేం॥
ఎంత వారైనా!... ఎందులోనైనా!
నీకు సాటి లేరు ఎవ్వరు!
నిన్ను సలాం కొట్టవల్సిందే!
అలాంటిది... మట్టైపోయావు
ఓ మహామనిషి - నీవు చిరస్మరణీయుడవు... ॥ఇదేం॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : నవమి రా.2.16; రేవతి తె.5.11; సా.వ.4.09ల 5.53.

బుధవారం 26-06 -2019

**మేషం:** నిరుద్యోగుల ఆలోచనలు ఉఫాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. **వృషభం** : రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగి స్తుంది. **మిథునం** :వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. **సింహం** : బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది. **కన్య** : కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. **తుల** : ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. **వృశ్చికం** : స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు. **ధనుస్సు** : ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. **మకరం** : వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. **కుంభం** : ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు. ఉపా ధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి. **మీనం** : బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుం బీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారు తుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# సీఎం జగన్ సీపీఆర్వోగా పూడి శ్రీహరి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సీపీఆర్ఓ)గా పూడి శ్రీహరి నియమితులయ్యారు. విశాఖపట్నంలో పాత్రికేయుడిగా తన వృత్తిని ప్రారంభించిన శ్రీహరి, గడచిన 19 ఏళ్లుగా జర్నలిస్టుగా కొనసాగుతున్నారు. పదేళ్లుగా సాక్షిటీవీలో వివిధ హోదాల్లో పనిచేశారు. చీఫ్ న్యూస్ కోఆర్డినేటర్‌గా, ఇన్‌పుట్ ఎడిటర్‌గాపలుకీలక బాధ్యతలు నిర్వహించారు. యాంకర్‌గా అనేక చర్చా కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు ఆయన ఈనాడు, ఈటీవీ సంస్థల్లో పనిచేశారు. సాక్షిటీవీ, ఈటీవీ 2 వార్తా ఛానళ్ల ప్రారంభంలో కీలకంగా వ్యవహరించారు. క్షేత్రస్థాయి సమాచార సేకరణ, విశ్లేషణలో శ్రీహరికి విశేష అనుభవం ఉంది. అనేక అసైన్‌మెంట్లను సమర్థవంతంగా నిర్వహించారు. గడచిన 2 సంవత్సరాలుగా వై.యస్.జగన్ మీడియా వ్యవహారాలు చూస్తున్నారు. 14 నెలలు పాటు 3648 కిలోమీటర్లు సాగిన వై.యస్.జగన్ సుదీర్ఘ పాదయాత్రలో తొలిరోజు నుంచి చివరి రోజువరకూ కొనసాగారు. నియోజకవర్గాలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచార సేకరణ, అధ్యయనం, మీడియా వ్యవహారాల బాధ్యతలను నిర్వర్తించారు. వై.యస్. జగన్ రాజకీయ ప్రస్థానం, పాదయాత్రలను ప్రధాన అంశాలుగా చేసుకుని సమగ్ర వివరాలతో అడుగడుగునా అంతరంగం అనే పుస్తకం కూడా రాశారు. ఎన్నికలకు ముందు ఈ పుస్తకాన్ని వై.యస్.జగన్



ఆవిష్కరించారు.

విశాఖపట్నం జిల్లా దేవరాపల్లి మండలం మామిడిపల్లిలో పూడి శ్రీహరి జన్మించారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీహరి ఉన్నత పాఠశాల నుంచి డిగ్రీ వరకూ విశాఖపట్నంలోనే చదువుకున్నారు. డిగ్రీ చివరి సంవత్సరంలోనే విశాఖ జిల్లా రూరల్ రిపోర్టర్‌గా తన కెరీర్ ప్రారంభించారు. లా సెట్‌లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సంపాదించి ఆంధ్రా యూనివర్శిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ న్యాయకళాశాలలో సీటు సంపాదించి, రెండు సెమిస్టర్లు పూర్తిచేసినప్పటికీ, ఈనాడు జర్నలిజం స్కూలుకు ఎంపికకావడంతో జర్నలిజంవైపే మొగ్గు చూపారు.కోర్సు పూర్తిచేసుకున్న తర్వాత ఈనాడు దినపత్రిక, ఈటీవీ2 ఛానల్‌లో పనిచేశారు. మొదట డెస్క్ జర్నలిస్టుగా తర్వాత కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. అత్యుత్తమ సాంకేతిక విలువలతో వచ్చిన సాక్షి ఛానల్‌లో శ్రీహరికి అవకాశం వచ్చింది. వార్తాంశాల్లోనే కాక సాక్షి ఛానల్‌తరపున నిర్వహించిన అనేక సామాజిక కార్యక్రమాలను ఆయన నిర్వహించారు.

లైఫ్‌లైన్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నవారిని సాక్షి ఛానల్ ఆదుకుంది. వారికి వైద్యం అందించి నయం అయ్యేంత వరకూ ఆ బాధ్యతను ఛానల్‌తరపున శ్రీహరి స్వీకరించారు. తర్వాత పేద పిల్లలు కోసం చేపట్టిన బంగారు తల్లి కార్యక్రమం సమన్వయ బాధ్యతలను కూడా ఆయన స్వీకరించారు. చీఫ్ న్యూస్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన శ్రీహరి తర్వాత సాక్షి ఛానల్‌కు ఇన్‌పుట్ ఎడిటర్ అయ్యారు. నాలుగు సార్వత్రిక ఎన్నికల కవరేజీ, వ్యవహారాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాల్లో శ్రీహరికి విశేషం అనుభవం ఉంది.

వార్త పుట్టుక నుంచి దాని ప్రసారం, ప్రచురణ అయ్యేంత వరకూ జరిగే ప్రక్రియలన్నింటిపైనా ఆయనకు పట్టు ఉంది. దినపత్రిక పేజినేషన్, వార్తాంశాల ప్రాధాన్యతల నిర్ధారణతో పాటు, టీవీ ఛానళ్లలో ఎడిటింగ్, ఆన్‌లైన్ కవరేజీ, గ్రాఫిక్స్ తదితర రంగాల్లో విశేష అనుభవం ఉంది. స్వయంగా ఎడిటింగ్, ఆన్‌లైన్ ఎడిటింగ్, ప్యానెలింగ్‌కూడా చేయగలరు. ఆధునిక టెక్నాలజీని సమయానుకూలంగా వాడుకోవడంలో దిట్ట. దీనివల్లే అనేక సందర్భాల్లో సాక్షి మిగతా ఛానళ్లకంటే మంచి స్కోరింగ్ చేసింది. వార్తాంశాల నిర్ధారణలో, దాన్ని తెరపైకి త్వరగా తీసుకురావడంలో శ్రీహరి అత్యంత వేగంగా పనిచేస్తారని సన్నిహితులు చెప్తారు. పనిలో వేగం, అదే సమయంలో నాణ్యత, జట్టును సమన్వయంతో నడిపించడంలో సమర్థులని ఆయన మిత్రులు చెప్తుంటారు. సిబ్బందిలో విశ్వాసం, ఆత్మస్థైర్యం నింపి మంచి ఫలితాలు రాబట్టారని వారు వ్యాఖ్యానిస్తారు.

పనిలో రాజీపడరని, అసైన్ మెంట్‌ను అనుకున్నదానికంటే ముందుగా పూర్తిచేస్తారని, అదే కెరీర్ పరంగా ఆయన్ని ముందుకు తీసుకెళ్లిందని వారు చెప్తుంటారు. ఇవన్నీ వై.యస్.జగన్ ప్రజాసంకల్ప యాత్రకు ఉపకరించాయని, జగన్ విశ్వాసాన్ని చూరగొన్నారని చెప్తుంటారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## కానిస్టేబుల్ రామునాయుడుకు జాతీయ సేవా పురస్కారం



విజయనగరం: స్థానిక అవినీతి నిరోధక శాఖలో పని చేస్తున్న కానిస్టేబుల్ సుంకర రమునాయుడుకు భారత ప్రభుత్వ హెూంమత్రిత్వశాఖ ద్వారా ఉత్కృష్ట పేవాపథకం వరించింది. పోలీసు శాఖలో నిజాయితీగా ,నిర్భీతీగా అనేక సేవలు అందించినందుకు ఈ మేరకు భారతప్రభుత్వ సేవా పథకానికి ఎంపిక చేసింది. రాష్ట్రంలో ఆరుగురు ఈ పథకానికి అర్హులుగా ఎంపిక కాగా అందులో విజయనగరం పట్టణానికి చెందిన రామునాయుడుకు సేవాపథకం వచ్చిందని సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు, హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### - కొణతాల సీతారాం



అనకాపల్లి : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనకాపల్లి సేన నాయకులు కొణతాల సీతారాం డిమాండ్ చేసారు. అలాగే కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్ ఇచ్చేందుకు ప్రకటన చేయాలన్నారు. అమ్మఒడి పథకం ప్రైవేట్ పాఠశాలలకు అనుసందానం చేయడానికి ప్రభుత్వ పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మౌళిక సదుపాయాలు కల్పించి, కార్పోరేట్ సంస్థల దోపిడీ నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మఒడి ద్వారా కార్పోరేట్ సంస్థలకు ఊతం ఇచ్చే ప్రయత్నాలు తగదన్నారు. సాంకేతి విద్యను ప్రోత్సహించాలన్నారు.

## మరిడమ్మ జాతర ఏర్పాట్లుపై ఆర్డీవో సమీక్ష

పెద్దాపురం : జూలై 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతం చేయాలని ఆర్డీవో కోరారు. 37రోజుల పాటు జరిగే జాతరలో మరుగుదొడ్లు నిర్మాణం, క్యూలైన్లు, విద్యుత్ దీపాల అలంకరణ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులను అప్రమత్తం చేయాలని, తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్థానిక మున్సిపల్ గెస్టు హౌస్ వద్ద వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విషయంలో అధికారులు అక్రమత్తంగా వుండాలని, శానిటేషన్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆర్డీవో వసంతరాయుడు అన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ, పోలీసు, మున్సిపల్, వైద్య, ఆర్అండ్‌బి తదితర శాఖల అధికారులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి నూతన జిల్లా కన్వీనర్ ఎల్.అచ్చిబాబు

భీమునిపట్నం : ఎబివిపి జిల్లా నూతన కన్వీనర్ గా ఎల్. అచ్చిబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 23 వరకూ గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఈ భాద్యతను అప్పగించారని తెలిపారు. నాకు ఈ బాధ్యత అప్పగించి నందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర కమిటీ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పెదబిడ్డ నుంచి చెరకు బిడ్డ రోడ్డునకు మోక్షమెప్పుడో?



అనంతగిరి : ఆనంతగిరి మండలంలో గల మారుమూల పంచాయితీ అయినా గుమ్మ పంచాయతీలో చెరుకుబిడ్డ పెదబిడ్డ రోడ్డు పూర్తయ్యే దెప్పుడు? రోడ్డు ప్రారంభించి మూడేళ్ల యిన ఎక్కడ పనులు అక్కేడే నిలిచిపోయాయి రోడ్డు అక్క డక్కడ జె.సి.బితో గోకేసి వది లేయడం వల్ల వాహాన చోదకులు కురుస్తున్న వర్షానికి బురద మట్టిలో జారీ అనేక ప్రమాదాలకు గురవుతున్న..గుత్తేదారుడు జాడే లేకుండా పోయిందని పంచాయితీ గిరిజన వాసులు అనేక ఆవేదన చెందుతున్నారు. రాత్రి సమయంలో అయితే పాదచారులు కుడ నడవ లేని పరిస్థితి ఏర్పడింది.కాబట్టి సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని పంచాయితీ గిరిజనులు ప్రాధేయ పడుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించాలి

### - ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేలా పాఠశాలల ఉపాధ్యాయులు పని చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండలంలోని 12 పాఠశాలలకు చెందిన 8 ,9 తరగతి చదువుతున్న 280 మంది విద్యార్థినిలకు ప్రభుత్వము మంజూరు చేసిన సైకిళ్ళను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను అందించి , ప్రతి విద్యార్థికి యూనిఫామ్, బూట్లు అందజేయడానికి ప్రభుత్వము చర్యలు చేపడుతుందన్నారు. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్కు బాటలు వేయాలని ఆయన కొరారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ,ఎం ఈ ఓ రవీంద్రబాబు, తహశీల్దార్ పి.రాంబాబు, ఎంపీడీఓ కె.రాజ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకాంభికాను దర్శించుకున్న ఐఎఎస్ అధికారి



అనకాపల్లి : అనకాపల్లి నూకాంబిక అమ్మ వారిని మంగళవారం ఐఎఎస్ అధికారి సంజయ్ జైన్ దర్శించుకున్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఖర్చు పరిశీలకులు అయిన సంజయ్‌జైన్‌కు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ఆలయానికి తోడుకుని వెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించారు. ఆలయ సహాయ కమీషనర్ ఎన్. సుజాత అనకాపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ నియోజక వర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని బహుకరించారు.

ఆలయ విషిష్టతను ఆయనకు అర్చకులు వివరించారు. జైన్ వెంట పాడేరు ఏపీడీ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## చెరువు గట్లు, కరకట్టలపై అక్రమ కట్టడాలను తొలగించండి





### పర్యావరణాన్ని పరిరక్షించండి

పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో, రాష్ట్రంలో అవినీతికి, అక్రమాలకు అవకాశం లేకుండా, ప్రజలకు ప్రజారంజకమైన పరిపాలన అందించాలని కోరారు. అందులో భాగంగా ప్రప్రధమంగా అమరావతిలో అక్రమంగా నిర్మించిన ప్రజా వేదికను తొలగించాలని ఆదేశించారు. దీనిలో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర ప్రజలకు నీతివంతమైన, పారదర్శకమైన, పరిపాలన ప్రారంభమైనదని పెద్దాపురం పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యంలో పెద్దాపురం నడిబొడ్డున గల అతి విశాలమైన, రావిచెరువు కరకట్టపై వెంకటరమణ ఐస్ ఫ్యాక్టరీ నిర్మించడం జరిగినది. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ ఐస్ ఫ్యాక్టరీ తన వ్యాపార కార్యక్రమాలను, నిరంతరం కొనసాగించడం, పట్టణ ప్రజలకు, ప్రభుత్వాధికారులకు, రాజకీయ నాయకులకు తెలిసిన జగమెరిగిన నగ్న సత్యం. అయితే సదరు ఐస్ ఫ్యాక్టరీ, పెద్దాపురం పట్టణ టీడీపీ కార్యదర్శి, మున్సి పల్ ఛైర్మన్‌కి అత్యంత సన్నిహితుడు, అంతరంకిడు, పెద్దాపురం మహారాణి సత్రం ఛైర్మన్‌ది కావడంతో, అధికారులు మౌనం వహించారని ప్రజలు అంటున్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆం.ప్ర. ముఖ్యమంత్రి హోదాలో, పెద్దాపురం పర్యటనకు వచ్చిన సందర్భంలో, స్థానిక థరన్ హైస్కూల్ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో, అప్పటి శాసనసభ్యులు దివంగత తోట గోపాలకృష్ణ మాట్లాడుతూ, చెరువు గట్ల వైభవ నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. దానితో ఆ సభలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు, చెరువుగట్లు, కరకట్టుపై అక్రమంగా నిర్మాణాలకు నిర్మించరాదని, అటువంటి నిర్మాణాలు ఉన్న ఎడల, వాటిని తొలగించి, పర్యావరణాన్ని కాపాడాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సదరు సభలో తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మున్సిపల్ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా రాష్ట్రంలో అక్రమ కట్టడాలను ఎట్టి పరిస్థితులలోను అనుమతించమని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కరకట్లు, చెరువుగట్లపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించి, ప్రజల పర్యావరణాన్ని పరిరక్షించి, రాష్ట్ర ప్రజలకు అవినీతి లేని పాలన అందించడానికి తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం నేపథ్యంలో, పెద్దాపురం పట్టణ చెరువుగట్టుపై గల అక్రమ ఐస్ ఫ్యాక్టరీ, నిర్మాణాలపై పాలకులు ఏ నిర్ణయం తీసుకుంటారోనని పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

CHANGE OF NAME
I, SRINIVASA SRI DHASHINA MURTHY PHANI KIRAN UPPULURI
S/o Lakshmi Narasimha Sastry
Residing at
2-15-25/5,
Sector-9,
Behind DRDA Office,
MVP Colony,
Visakhapatnam
do hereby declared that changed my old name
I, SRINIVASA SRI DHASHINA MURTHY PHANI KIRAN UPPULURI
to new name
SRINIVASA SRI DAKSHINA MURTHY PHANI KIRAN UPPULURI
I request all to consider my name
SRINIVASA SRI DAKSHINA MURTHY PHANI KIRAN UPPULURI

## జిమ్ సామగ్రి కోసం స్థల పరిశీలన



భీమునిపట్నం : స్థానిక బీచ్ ప్రాంతంలో ఉదయం పూట పిల్లలు మరియు ఓల్డ్ ఏజ్ పీపుల్ అందరు వాకింగ్ చేస్తు ఉంటారు. వాళ్లందరికీ నటకతో పాటు శారీరక ఆరోగ్యం కోసం ఫీల్డ్ ఆక్టివిటీస్ కోసం మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు చర్యలు తీసుకొని వాకర్స్ కోసం మరియు క్రీడాకారుల కోసం జిమ్ సామగ్రి ఏర్పాటు చేయటం కోసం స్థలాన్ని మంగళవారం ఉదయం భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ ముత్తంశెట్టి.మహేష్ మరియు భీమిలి జోనల్ కమీషనర్ గోవిందరావు, ఎ.ఇ. ఈశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు ఎం షణ్ముఖరావు, ఎస్.కరుణాకర్ రెడ్డి, ఎం.లక్ష్మణరావు, జీరు.వెంకటరెడ్డి,గుండాసు మదు నాయుడు, ప్రభాకరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 6న ఏఐటియు జాతీయ కార్యవర్గ సమ్మేళనంజయప్రదం చేయండి




సబ్బవరం : ఏఐటియు జాతీయ సమ్మేళనం మరియు శ్రామిక మహిళా సదస్సు జూలై, 6,7,8 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్నాయి. దీనిలో భాగంగా సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో మంగళవారం ఏఐటియు కార్యదర్శి కొటాన ఆనంద్ వాల్‌పోస్టు బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న నూతన రాజకీయ పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ పరిరక్షణ కనీస వేతనాలు పెంపుదల, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు, ఉద్యోగ భద్రత, నిత్యావసర వస్తువుల ధరల అదుపు తదితర అంశాలపై ఈ సమ్మేళనంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. కావున ముఠా కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, ఆటోడ్రైవర్లు, కార్మికులు పాల్గొని జయప్రదం చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో కొటాన అక్కునాయుడు, కృష్ణ, రామునాయుడు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో రెండవరోజు జిల్లా కలెక్టర్‌ల సమావేశం

భీమునిపట్నం : అమరావతి లో జరుగుతున్న రెండొవ రోజు జిల్లా కలెక్టర్ ల సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి సాగు తగ్గిం చాలని అంటే అక్కడ ఉన్న యువత కు ఉపాధి మరియు ప్రభుత్వ పథకాలు చేరాలని. గత పది సంవత్సరాలు నుండి నేను చూస్తున్నానని, విశాఖ జిల్లాలో ఉన్న కాలుష్య కారకాలు తక్షణమే తగ్గించాలని గత ప్రభుత్వం మరియు నాయకులు వారి కంపెనీ లు కాలుష్యాన్ని అసలు పట్టించుకోకుండా కాలం వెళ్ల బుచ్చాయని రేవ్ పార్టీ పునరావృతం కారాదని, బిస్కెట్ ఫేక్టరీ కాలుష్యం తగ్గించాలని అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలి అంటే ఆ ఏరియా ల్లో రోడ్డు వేసి అభివృద్ధి చేయాలని తద్వారా మావోయిస్ట్ ప్రభావం తగ్గించాలని వీటిని కేంద్ర నిదులతో అభివృద్ధి చేయచ్చు అని చెప్పారు. పోలీసుసిబ్బందితో మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ మరియు జూదం సమూలంగా అరికట్టే విషయం లో చట్టం మార్పు చేయాలని స్త్రీల పై అఘాయిత్యాలు అరికట్టాలని జగన్ గారిని సీఎం కన్నా ఆంధ్రప్రదేశ్ స్త్రీలు అన్న గానే చూసుకొంటారు కాబట్టి దీని పై సీఎం గారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. యువత భవిత నాశనం చేసే ఆన్లైన్ బెట్టింగ్ మాదక ద్రవ్యాలు మొదలగునవి అరికట్టేందుకు డీజీపీ తో ప్రత్యేక మీటింగ్ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.

## రెండోరోజూ కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల తొలగింపు

### అవినీతి చేసినవాళ్ళు ఎవరైనా సహించం :సహాయ కమిషనర్ దేవాదాయశాఖ



యలమంచిలి:యలమంచిలి పట్టణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన భూములు చాలా మటుకు అన్యాక్రాంత ంయ్యాయి. అయితే ఇన్నాళ్ల తెలిసినా తెలియనట్లే ఉన్న దేవాదాయ శాఖలో జనగ్ ముఖ్యమంత్రి అయ్యాక చలనం వచ్చింది. నిన్న మార్కెట్ రోడ్‌లో ఉన్న ఎండోమెంట్ స్థలంలో అక్రమంగా నిర్మించిన గ్రావెల్ రోడ్‌ను తొలగించిన దేవాదాయ శాఖాధికారులు ఈ రోజు పట్టణంలో గల అనేక దేవాదాయ శాఖకు చెందిన స్థలాల సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించి విశాఖపట్నం నుండి వచ్చిన సహాయ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అనేక సంవత్సరాల క్రితం ఎంతో మంది దాతలు దేవాలయాలకు, సత్రాలకు స్థలాలను దానం చేశారని అయితే కాలక్రమంలో పట్టణం విస్తరంచడం వల్ల కోట్ల రూపాయల విలువ గల అనేక స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని, అయితే ప్రస్తుతం తాను యలమంచిలిలో గల అన్ని స్థలాలను స్వయంగా సర్వే నిర్వహించామని ఆక్రమణకు గురైన అనేక స్థలాలను గుర్తించామని అన్నారు. ముఖ్యంగా వీరభద్ర స్వామి దేవాలయానికి చెందిన 6.25 ఎకరాల భూమి ద్వారకానగర్ ఏరియాలో ఉందని అయితే దానిని కొందరు ఆక్రమించి భవన నిర్మాణం కొరకు సుమారు 70 వరకు గోతులు తవ్వారని అలాగే కొన్ని స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కూడా చేసి నివాసం ఉంటున్నారని అన్న ఆయన పట్టణ పురపాలక సంస్థ అధికారులు వీరికి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. అక్రమ కట్టడాలను అడ్డుకునే బాధ్యతను తమతో పాటు ప్రజలు కూడా తీసుకోవాలని అన్నారు. తొందరలోనే నిన్న నిర్మాణం జరిగిన గోడ పక్కనే గల 500 చదరపు మీటర్ల స్థలంలో ఏం చెయ్యాలి అన్నదానిపై నిర్ణయం తీసుకుంటామని, దేవాదాయశాఖకు సంబంధించిన అన్ని స్థలాల్లో దేవాదాయశాఖ కు సంబంధించిన స్థలం బోర్డ్ పెడతామని, మున్సిపల్ అధికారులకు కూడా ఇందుకు సంబంధించి ఎటువంటి అనుమతులు మంజూరు చేయవద్దని కోరామన్నారు. ఈఓకి కూడా ఎటువంటి అక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకు రావాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తమకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## జివిఎంసిలో విలీనం వద్దు




భీమునిపట్నం : భీమిలీ మండలం బీచ్ రోడ్ లోని ఉన్న కాపులుప్పాడ,కె నగరప్పాలే, చేపలుప్పాడ, జీవి అగ్రహారం, నిడిగట్టు పంచాయతీలను జీవిఎంసిలో విలీనం చేయడానికి గతంలో ప్రజా భిప్రాయ సేకరణ చేయగా చేపలుప్పడ తప్ప మిగిలిన పంచాయితీ ల ప్రజలు విలీనాన్ని వేతిరేకించాయి.సోమవారం జరిగిన గ్రామ సభలో అసి స్టెంట్ సిటీ ప్లానర్ ఏసిపి హరిబాబు అ గ్రామల ప్రజలతో మాట్లాడుతూ జీవిఎంసి లో విలీనం అయితే పలు అభివృద్ధి పనులు జరుగుతాయని వివరించారు. దీని వల్ల అందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుందని తెలిపారు. దీనిపై అక్కడకి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ తమలో చాలా మంది ఉపాధి కూలీలు గా పనిచేస్తున్నామని ఇక్కడ ఇళ్లు కుళాయిల పన్నులు ప్రస్తుతం చాలా తక్కువ గా ఉన్నాయని వాటిని చెల్లించడానికి ఎన్నో అవస్థలు పడుతున్నామని, ఇప్పుడు విలీనం అయితే పన్నులు బారం ఒక్కసారి గా పెరిగి పోతాయని వాటిని మేము ఎలా చెల్లిం చాలని అన్నారు. అలాగే ప్రజా ప్రతినిధులు మాకు అందు బాటులో ఉండరని అన్నారు.ఈ విలీనం లో వచ్చే కష్టాలను మేము ఎదుర్కోలేమని అందుకే మేము విలీనాన్ని పూర్తి గా వ్యతి రేకి సున్నామని వెల్లడించారు. జీవి ఎం సి లో విలీనం చేయడానికి జే వీ అగ్రహారం లో మంగళవారం జరిగిన గ్రామ సభ వాయుదా పడింది.ఈ కార్యక్రమంలో భీమిలి మండల అభివృద్ధి అధికారి లవరాజు సిబ్బంది, సి.హేచ్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందలహరి అభ్యసన శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం హైస్కూల్ నందు అల శిక్షణ ఈ నెల 23 వ తేదీ నుండి 30వ తేదీ వరకు రెండు దశలలో 11 మండలాలు నుండి 22 పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొంటారు.3,4,5 తరగతులకు ఈ విద్యా సంవత్సరం నుండి ఆనందలహరిఅభ్యసన కార్యక్రమం అమలు అవుతుంది.ఈ సందర్భంగా మంగళవారం ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా మోనటరింగ్ అధికారి బి.వి.సుబ్రహ్మణ్యం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాలను సక్రమంగా వినియోగించుకొని పాఠశాలల యందు చక్కగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్ఈవో ఎస్.వి.రమణ,రిసోర్స్ పర్సన్స్ ఎమ్.శివయ్య,జగదీశ్వరరావు,సిఆర్పీ నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు అభినందనలు తెలిపిన చైర్మెన్



అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మెన్ ఐవి.రోహిత్ మంగళవారం జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే జ్యోతుల.చంటిబాబు ను మర్యాద పూర్వకముగా కలసి శ్రీ స్వామివారి శేష వస్త్రమును,ప్రసాదము అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బలువు.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మన్యపురట్ల గ్రామంలో 144 సెక్షన్ అమలు

నాతవరం : మన్యపురట్ల గ్రామంలో 144 సెక్షన్ అమలు అవుతుంది. మండలంలో మన్యపురట్ల గ్రామంలో ఈ నెల 22న విశాఖ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల సందర్భంగా వైసిపి, టీడీపీ మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఇరువురు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు మన్యపురట్ల గ్రామాన్ని సందర్శించి 144 సెక్షన్ అమలు చేశారు. దీనిపై ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు వచ్చేంత వరకు గ్రామంలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తామన్నారు. గ్రామంలో పూర్వ వాతావరణం తీసుకువచ్చేందుకు ఇరురాజకీయ పార్టీల నాయకులకు కౌన్సిలింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

### పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్



పరవాడ : రైతుసంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని పెందుర్తిశాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. మంగళవారము పరవాడ వ్యవసాయ కార్యలయంవద్ద ఖరీఫ్ విత్తనాలు పంపిణీకి ముఖ్యఅతిథిగా అయనహాజరై రైతులుఅందరికీ సబ్సిడీపై మేలురకం విత్తనాలునుపంపిణీచేసారు. అనంతరము అయన మాట్లడుతూ రైతుశ్రేయస్సు ద్యేయంగా సర్కార్ ఎప్పుడులేని విదంగావరివిత్తనాలును ఎక్కువసబ్సిడీపై రైతులుకు ఇవ్వబడు తుందనీ తెలిపారు.

'వైయస్ అర్ రైతుబరోసా'పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామనీ అన్నారు.దీనికి సంబం దించిన పథకము అందరూరైతులు కువర్తించే విదంగా కార్యచరణాన్ని సిద్ధంచేయాలనీ రెవిన్యూ అదికార్లుకు సూచించారు. రైతులుకు తొమ్మిదిగంటలు పగటివేళల్లో కరెంట్ ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధంచేస్తున్నామనీ అన్నారు. వ్యవసాయఅదికారి పోతల సత్యనారాయణ మాట్లడుతూ జింక్ ,జిప్సమ్ మొదలైన సూక్ష్మపోషకాలును 100%రాయితీతో అందజేస్తామనీ తెలిపారు.

ఈకార్యక్రమంలో వైసిపిరాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, ఎంపిపిటిసి సభ్యులు సిరపురపు అప్పలనాయుడు,మాజీసర్పంచ్ చుక్కరాముసాయుడు,పైలసన్యాశిరాజు, వెన్నెలసన్యాశిరావు, వైసిపియూత్ అద్యక్షులు పెదిశెట్టి శేఖర్ ,అగ్రిగోల్డ్ బాధితుల బాసటకమిటి కన్వీనర్ పైలహరేష్ ,యువజన నాయకులుచుక్కరవి,పోతల అప్పలనాయుడు, వెన్నెలసన్యాశిరావు, చల్లాకనకారావు ,తహశీల్దార్ సత్యం,ఎమ్ డి ఒ శ్రీనువాసురావు ,ఎఇఒయస్ నంజీవరావు,వరలక్ష్మి,నాయుడుతధితర్లు పోల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి ని కలిసిన బర్కత్ అలీ



విశాఖపట్నం : ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులైన గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ విజయసాయిరెడ్డి ని వైసిపి విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బర్కత్ అలీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ మేరకు ఢిల్లీ లో గల ఆంధ్ర భవన్ లో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. వి. వి. సత్యనారాయణ తో కలిసి విజయసాయిరెడ్డి పుష్పాగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రానున్న G V M C ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోని విధముగా ముందుకు వెళ్ళ లని సూచించారు ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి అళ్ల శివ గణేష్ 42 వ వార్డు అధ్యక్షుడు జియ్యాని శ్రీ దర్ తదితరులు పాల్గొన్నారు.

### *స్త్రీనిధి పథకం నుంచి రూ.1.25 కోట్లు మంజూరు*

రోలుగుంట : మండలంలోని 21 పంచాయతీల్లోను స్త్రీనిధి పథకం నుంచి రూ.12.5 కోట్లు మంజూరు అయిందని ఏపిఎం లక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ రుణాన్ని అన్ని పంచాయతీలకు చెందిన 525 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఎనిమిది పంచాయతీల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఏడాది డిసెంబరులోపు మిగిలిన పంచాయతీల్లోను లబ్ధిదారులను ఎంపిక చేయనున్నామన్నారు.

## ఘనంగా పైడిమాంబ పండుగ మహోత్సవం



విశాఖపట్నం : 39 వార్డు,అంబేద్కర్ కోలని, శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండగను నిర్వాహికులు ఘనంగా నిర్వహించారు. ఈ పండగ మహోత్సవం లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందిన అనంతరం పర్యావరణ పరిరక్షణ కై అందరూ ప్లాస్టిక్ ను విడనాడాలని తెలియజేస్తూ గుడ్డ బేగ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 39 వార్డు అధ్యక్షురాలు పి.సునీత, విశ్వనాథ రాజు, పైడి శ్రీను, నంబల్లా ఈశ్వరవు, శైలేష్, రాయుడు శ్రీను, యస్.రాము, రత్న, దమయంతి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనుల పరిశీలన



అనంతగిరి మండలంలో గుమ్మ కోట పంచాయతీ భీమవరం గ్రామంలో చంపావతి నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించారు, తదుపరి గరుగుబిల్లి పంచాయతీ తోటవలస దగ్గర బ్రిడ్జి పనులను పరిశీలించారు,

పనులు వేగంగా జరగాలనిని అధికారులను ఆదేశించారు. తదుపరి బొమ్మ కోట ఏపీ ఆర్ స్కూల్ పరిశీలించి విద్యార్థులను మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత భీమవరం పి.హెచ్.సి తనిఖీ,.పి హెచ్ సి రికార్డును పరిశీలించారు గిరిజనులకు అందుతున్న వైద్య సేవలపై అరా తీశారు. ఈయన వెంట గిరిజన సంక్షేమ శాఖ శ్రీనివాస్ డీఈఈ వంశీ వాల్ టీ కంట్రోల్ ఈఈ ఈ సత్యనారాయణ, డిఈ, పాపయ్య, అనంతగిరి ,అప్పలనాయుడు ,తదితరులు పాల్గొన్నారు,.

## న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న మేజిస్ట్రేటు



అన్నవరం... తూ.గో.జిల్లా ఏలేశ్వరం మండలం జె.అన్నవరం మంగళవారం మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు మేజిస్ట్రేట్ వి.గోపాలకృష్ణ, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగత శివ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు హాజరైన ప్రజానీకాన్ని నుద్దేశించి మెజిసి గోపాలకృష్ణ ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,చెబుతూ పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం న్యాయవాది ఆకాశపు. మల్లేశ్వరరావు సభ కి వందన సమర్పణ చేసి ముగించారు.ఈ సదస్సు కు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత.శివ,ఉపాధ్యక్షుడు శ్రీను న్యాయవాదులు సుగుణ, శ్రీనివాస కుమార్, జగన్నాధరావు, పుల్లయ్య, బలరాముడు, నరసింహారావు, వెంకట్రావు,జె.రాజేష్, నాగేంద్ర, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### సమాజం అభివృద్ధి చెందాలంటే

## స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరం

### పీఎం పాలెం సీఐ సూర్యనారాయణ

కంచరపాలెం : సమాజం అభివృద్ధి చెందాలంటే స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరమని పీఎం పాలెం సీఐ సూర్యనారాయణ అన్నారు. మధురవాడ వల్లి నగర్ లో హజరత్ ముక్తియార్ ఆలీ చారిటబుల్ ట్రస్ట్ 17వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా నిరుపేదలకు చేయూతనందిస్తే వారు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. గత 17 ఏళ్లగా హజరత్ ముక్తియార్ ఆలీ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందిస్తుందని అన్నారు. త్రాగునీరు అంబులెన్స్ సౌకర్యం, వైద్య సేవలు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ వంటి కార్యక్రమాలు కుల మతాలకు అతీతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యమ్ డి అహ్మద్ నో ఆయన అభినందించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సమాజ హితం కోసం సేవలందిస్తూ ఆయనకు తోడుగా ఉన్న కమిటీ సభ్యులను కూడా ఆయన ఈ సందర్భంగా అభినందించారు

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హజరత్ ముక్తియార్ ఆలీ చారిటబుల్ సభ్యులు పాల్గొన్నారు.

### *డి.ఈ .ఓ .ని కలసిన కంచరనా కిరణ్ కుమార్ ...*



కంచరపాలెం : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ కంచరనా కిరణ్ కుమార్ శ్రీకాకుళం డి.ఈ .ఓ .ఎం .సాయిరాం ని మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయనకి పుష్ప గుచ్చాలను అందజేషి శు భకాంక్షలు తెలియజేశారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ పాఠశాల విద్యార్థుల సమస్యలను అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్రా ఇంచార్జ్ కి వివరించారు. దినిపై రాష్ట్రా ఇంచార్జ్ కిరణ్ కుమార్ మాట్లడుతూ పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పు డు దృష్టి సారిస్తున్నామని సమస్యలను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు . జాతీయ పబ్లిక్ రిలేషన్ అదికారి చీరా భరత్ కుమార్ తమవంతు సహకరం అందిస్తామని మద్దతు తెలిపారు . కార్యక్రమంలో శక్తి విజన్ ఛానల్ ఇచ్ఛాపురం ఇంచార్జ్ జే .దుర్గా ప్రశాద్ సాయి సయింతిక పౌండేషన్ సభ్యులు కే .భాస్కరావు , బి .కృష్ణారావు తదితరులు పాల్గున్నారు .

# పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినలేక విద్యార్థుల పాట్లు

- ఉడికీ ఉడకని పప్పు, సాంబార్
- ఉండలు కట్టిన అన్నం
- ఇంటి వద్ద నుంచి క్యారేజీలు తెచ్చుకుంటున్న విద్యార్థులు
- తీరుమారని మధ్యాహ్న భోజన పథకం





యు కొత్తపల్లి : ప్రభుత్వ పాఠశాలలకు సెంట్రల్ కిచెన్ ద్వారా సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం రుచి పచిలేకపోవడంతో విద్యార్థులు తినలేక పోతున్నారు. కొత్తపల్లి మండలం లో 10 ఉన్నత పాఠశాలలకు, 56ప్రాథమిక, ఎలిమెంటరీపాఠశాలలో సెంట్రల్ కిచెన్ విధానంలో బెండపూడి నుంచి మధ్యాహ్న భోజన సరఫరా జరుగుతోంది. భోజనాలు సకాలంలో పాఠశాలలకు చేరకపోవడం. వచ్చిన భోజనం రుచికరంగా లేకపోవడం తో విద్యార్థులు తినేందుకు వెనకాడుతున్నారు. సోమవారం కొత్తపల్లి మండలం లో ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరఫరా చేసిన అన్నం సాంబారు నాణ్యత లేకపోవడంతో చాలామంది విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడ్డారు. అన్నం ఉండలు కట్టి ఉడికి ఉడకని పప్పుతో నీళ్ల లా ఉన్న సాంబారు తో భోజనం చేయలేక నేలపాలు చేస్తున్నారు. సాంబారు లో ఉపయోగించే పప్పు కనీసం కందిపప్పు మాదిరిగా కూడా లేకుండా నల్లని రంగులో సాంబారు సరఫరా చేశారు. ఉప్పాడ కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారు వీరిలో. కేవలం నామమాత్రం విద్యార్థుల కూడా పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయడం లేదంటే మధ్యాహ్న భోజనం పరిస్థితి అంచనా వేసుకోవచ్చు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలామంది విద్యార్థులు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజనం తినలేక ఇంటి వద్ద నుండి క్యారేజీ తెచ్చుకుని భోజనం చేస్తున్నారు. రోజు సాంబారు తోటే భోజనం వేసవి సెలవులు అనంతరం పాఠశాలలో ప్రతి రోజు మధ్యాహ్న భోజనం కేవలం సాంబారు తోనే పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. కంచంలోఅన్నం పెట్టుకొని సాంబార్ వేసుకుని తిందామంటే కనీసం సాంబారు రుచిగా నీ అందులో పప్పు నామమాత్రం కనిపించడం లేదని, చాలామంది విద్యార్థులు వాపోతున్నారు. వేసవి సెలవుల అనంతరం ప్రారంభించిన పాఠశాలల్లో ఏరోజు కోడిగుడ్డు కానీ, మరి ఏ ఇతర కూరలు కానీ మధ్యాహ్న భోజనంలో వెయ్యలేదని విద్యార్థులు చెబుతున్నారు. పుచ్చిపోయిన పప్పుతో సాంబారు తయారు చేస్తున్నారని ఆరోపించారు. తీర అన్నం తిన్నాక వాంతులతో ఇబ్బందులు పడుతున్నామనీ ఆవేదన చెందుతున్నారు. స్కూలు భోజనం తిన్నాక వాంతులయ్యాయి అని ఇంటి వద్ద చెబితే ఎక్కడ తిడతారు ఏమోనని తప్పని పరిస్థితుల్లో పాఠశాలలో చేస్తున్నామని పలువురు విద్యార్థులు చెప్పలేక చెప్పారు. సెంట్రల్ కిచెన్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే మధ్యాహ్నభోజనం నాణ్యతగా తయారు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

### *. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం*

**. ఎం ఈ ఓ కోటి అబ్బులు**

ప్రభుత్వ పాఠశాలలకు సెంట్రల్ కిచెన్ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వాస్తవం. సకాలంలో భోజనాలు పాఠశాలకు చేరడం లేదు. అన్నం సాంబారు విషయంలో నాణ్యత లేకపోవడం విద్యార్థులు తినడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళుతున్నాం.

# ప్రజావేదికలో రెండో రోజు పోలీసు అధికారులు, కలెక్టర్ల సదస్సు చిత్రాలు













## రైతులకు విత్తనాల కొరత



యలమంచిలి : వరుణుడు కరుణించినా రైతన్నను విత్తనాల కొరత వెంటాడుతుంది. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నా విత్తనాల కొరత కారణంగా రైతన్నకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ ఖరీఫ్ సీజన్లో 2319 హెక్టర్లలో రైతులు వరివేయడానికి నారుమళ్లు తయారు చేసుకొని సిద్ధంగా ఉన్నారు. రైతున్నకు వర్షాలు కూడా కలిసి వచ్చిన విత్తనాల సరఫరాలో లోటు కనిపించడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్న అయోమయంలో పడుతున్నారు. అసరమైన ఆర్‌జిఎల్ విత్తనాలు అరకొరగా రావడంతో 75% రైతులకు మాత్రమే అందడంతో ఇంకా 25 శాతం రైతులు ఆర్.జి.ఎల్ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా సకాలంలో వర్షాలు పడడంతో ఆకుమళ్లు తయారు చేసుకొని సిద్ధంగా ఉండగా విత్తనాలను అందని రైతు మట్టుకు విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రైతుకు అవసరమైన ఆర్.జి.ఎల్ విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రయత్నించాలని రైతులు కోరుతున్నారు.

వ్యవసాయ అధికారి స్వప్న మాట్లాడుతూ...

ఈ విషయంపై వ్యవసాయ అధికారి స్వప్నను గత ఏడాది అతివృష్టి, అనావృష్టి కారణంగా వరి విత్తనాలు సరఫరా చేసే రైతులకు సరిగా పంట పండగ దిగుబడి తగ్గిందన్నారు. అయినా పక్క రాష్ట్రమైనా ఒడిశా నుంచి ఏపీసీడ్స్ అధికారులు కొందామనుకున్నా విత్తనం సరిగా మొలకెత్తక పోవడం, నిలుపుదల చేయడం జరిందన్నారు. కొన్ని విత్తనాలు రవాణాలో విజిలెన్స్ వారు పట్టుకోవడం వల్ల పది రోజులపాటు విజయనగరంలో ఉండిపోయాయని, ఇటువంటి పరిస్థితుల్లో సకాలంలో రైతులకు విత్తనాలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. ప్రత్యామ్నాయంగా సాంబ మసూరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

## అధికార్లుతో ఎమ్మెల్యే అదీప్ సమావేశం



పరవాడ: పరవాడ మండల వివిధశాఖల అదికార్లుతో పెందుర్తిశాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మంగళవారము సమావేశాన్ని ఏర్పాటుచేసారు.అనంతరము అదికార్లును ఉద్దేశించి అయన మాట్లడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరాత్నలు పథకాలు పార్టిలుకుఅతీతింగాకులు,మత, వర్గ విచిక్షితలేకుండా ప్రజలు అందరికీఅందేలా కృషిచేయాలనీఅయన కోరారు.ఈకార్యక్రమంలో వైసిపి రాష్ట సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్షదర్శి చుక్కరాము నాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,ఎఫ్ సి ఐ మెంబర్ పైల సన్యాశిరాజు ,వైసిపి యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్ , పైలహరేష్ ,చుక్కరవికుమార్ ,తహశీల్దార్ బి.సత్యం,ఎమ్ డి ఒ శ్రీనువాసురావు మరియు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ భీమిలి సెంటినియల్ అధ్యక్షులుగా చాగంటి సుబ్బారావు

భీమునిపట్నం : స్థానిక లయన్స్ క్లబ్ భీమిలి సెంటినియల్ నూతన కార్యవర్గ ఎన్నికలు 2019-20 సంవత్సరం గాను (సాయిసదన్) కోటా మల్లి ఖార్జున రావు ఇంటి వద్ద జరిగాయి. పి.ఎం.జె.ఎఫ్ సి ఇ ఎం.ఎస్.ఎస్ శర్మ (గరివిడి), ఎం.విశ్వేశ్వరరావు (పశ్చిమగోదావరి జిల్లా) అధ్వర్యంలో నూతన కార్యవర్గం నిర్వహించారు అధ్యక్షులుగా చాగంటి సుబ్బారావు కార్యదర్శిగా కదిరి జగన్నాథం, కోశాధికారి గా ఎం వి పార్వతీశం, ఎన్నికయ్యారు సభ్యులు గా సత్తరపు బాబురావు, లచ్చు బుగుత గణపతి రావు, మిగతా సభ్యులు ఎంపికయ్యారు, ఈ సందర్భంగా అధ్యక్షులు సుబ్బారావు మాట్లా డుతూ క్లబ్ తరుపున పలు అబివృద్ధి కార్య క్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్య క్రమంలో కోటా మల్లి ఖార్జున రావు, ఎం.జె.ఎఫ్ చైర్ పర్సన్ రాజేశ్వరరావు,రీజనల్ చైర్ పర్సన్ ఎస్.ఉదయ్ శంకర్,ఎం.జె.ఎఫ్ జోన్ చైర్ పర్సన్స్ యు. ప్రకాష్,,బమ్మిడి ఉమ, కె సునీత ,పి విజయ, కె రామానాయుడు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డికి పాలాభిషేకం



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు, వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక హోదా కోసం అక్రమంగా నమోదు చేసిన కేసులన్నింటిని ఎత్తి వేయాలని ఆర్డినెన్స్ జారీ చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి గతంలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక హోదా ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచి వేయడం జరిగింది. ఈ కేసులను వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి కేసులు ఎత్తివేయటాన్ని హర్షిస్తున్నామన్నారు.

వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మాట తప్పుడు, మడమ తిప్పుడు అని నిరూపించు కున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రెండు నాల్కల ధోరణి అని, ఒక వైపు ప్రత్యేక హోదా అంటూనే, మరో వైపు ప్రత్యేక హోదాకోసం పోరాడేవారిని కేసులుపెట్టి, జైలుపాలు చేశారన్నారు. కేసులు ఎత్తివేసి ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ మీద ప్రేమ చాటు కున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, ప్రత్యేక హోదా కోసం ఒకే మాట మీద నిలబడ్డ ఏకైక వ్యక్తి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజల గురించి, అభివృద్ధి గురించి, అవినీతి రహిత సమాజం కోసం వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం తపిస్తున్నారని అన్నారు.

## అనాథ బాలలకు ఉచితంగా షూస్, సాక్స్, టీషర్ట్, బెల్ట్, టైలు పంపిణీ



భీమునిపట్నం : మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాథ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలు కేథరిన్ విద్యా సంస్థలో నూతన జీవితం ప్రారంభించారు.

ఈ పిల్లల బంగారు భవిష్యత్ ను కోరుకొంటు తన స్కూల్ లో అలివర్ రాయ్ ఫౌండేషన్ తరుపున 50% ఫీజు రాయితీ తోపాటు, ఉచితంగా షుస్, సాక్స్, టి షర్ట్, బెల్ట్, టై తో పాటు సాధారణ ఖర్చుతో బుక్స్ యూనిఫామ్ అందించారు జనసేన నాయకులు అలివర్ రాయ్. పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసిన కేథరిన్ విద్యా సంస్థలు అధినేత వుయ్ కేర్ యు శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా ఈ పిల్లలకు సహాయం అందజేశారు.

## అంబులెన్స్ కు దారి ఇవ్వండి

**-ఒక్రిడ్జ్ విద్యార్థులు ప్రచారం**



తగరపువలస : మనకు ప్రియమైన వారు ప్రాణాలతో పోరాడుతూ హాస్పిటల్ చేరటానికి అంబులెన్స్ లో వెళుతుంటే అది ట్రాఫిక్ లో చిక్కుకుపోతే వారు పడే హృదయ వేదన మనందరం తెలుసుకోవాలి. తత్ పలితంగా అంబులెన్స్ చాలాసార్లు హాస్పిటల్ కు ఆలస్యంగా చేరటం, ఒకోసారి మరింత జాప్యం జరగటం జరుగుతుంటుంది. ఈ ప్రేరణ వెనుక నున్న ఉద్దేశ్యాన్ని ఒక్రిడ్జ్ స్కూల్ డైరెక్టర్ నళిన్ శ్రీవాత్సవ వివరిస్తూ రోగికి తొలి గంటలో జరిగే చికిత్స అత్యంత కీలకమైనది అన్నారు, వైద్యులు దీనిని గోల్డెన్ అవర్ గా పిలిస్తారు అన్నారు. ఇది చాల క్లిష్టమైనది మరియు రోగి యొక్క ప్రాణం కాపాడుటను నిర్ణయించే అదృష్టఘడియలు. ప్రతి 5 నిముషాల ఒక రహదారి ప్రమాదం మరియు 50% పైగా గుండె పోటు రోగులు హాస్పటల్ కు చేరటంలో ఆలస్యం కారణంగా మరణానికి చేరువవుతున్నారు. ఇటువంటి క్లిష్టతరమైన అంశం పైన రహదారి పరిస్థితి పైన నిర్మాణాత్మక చొరవ చెప్పాల్సిన ఆవశ్యకత వున్నది. ఒక్రిడ్జ్ వైజాగ్, ఆంధ్రప్రదేశ్ నెం-1 ఇంటర్నేషనల్ డే మరియు బోర్డింగ్ స్కూలు విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ కు దారి ఇవ్వండి అనే నినాదంతో ప్రచారం సాగిస్తున్నారు. ఈ ప్రేరణను దృష్టిలో ఉంచుకుని శ్రీ నళిన్ శ్రీవాత్సవ , స్కూల్ డైరెక్టర్-క్రిడ్జ్, విశాఖపట్నం, అనూష రేగుళ్ళ, శ్రీ సతీష్ బోలబాలు మరియు నళినీకాంత్ టెక్కల గార్లు తమ విద్యార్థులు కుమారి సాయి గాయత్రి, కుమారి ప్రణతి, కుమారి ఐషన్వి , మాస్టర్ రజ్వీర్ మరియు మాస్టర్ ప్రణవ్ లతో కలసి HPCL ఉన్నత స్థాయి సభ్యులైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రతన్ రాజు మరియు CGM లు అయిన వై.శ్రీరాములు, ఎన్.రామచంద్ర, జి.రము మరియు ఎన్.రాజా రావు గార్లను కలుసుకుని అంబులెన్స్ కు మార్గం అనే అంశం గురించి క్లుప్తంగా వివరించారు. రతన్ రాజు మరియు అతని బృందం విద్యార్థులు అటువంటి అంశాపైన గొప్ప చొరవ చూపినందుకు ఆశ్చర్యచాకితులు అయ్యారు మరియు వారి చొరవకు మద్దతు ప్రకటించారు, అంబులెన్స్ నకు దారి ఇవ్వండి అనే అంశంపైన ప్రతిజ్ఞ చేపట్టారు. రతన్ రాజు విద్యార్థులు ఇటువంటి కార్యక్రమం చేపట్టినందుకు సంతోషం వ్యక్తీకరించారు మరియు విద్యార్థులు చొరవకు అభినందనలు తెలిపారు.

ఆయన ఒక్రిడ్జ్ విద్యార్థి బృందంతో కలసి సంభాషణ చేస్తూ వారు చేపట్టిన ఈ గొప్ప పని ఎక్కువమందిని చేరుకొని, 11,000 పైగా ప్రతిజ్ఞలు పొందినందుకు వారిని ప్రశంసించారు మరియు ఈ నినాదం నకు మరింత ప్రచారం కల్పించుటకు వారిని ప్రోత్సహించారు. HPCL నాయకత్వ బృందం ను కలసినందుకు ఒక్రిడ్జ్ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఒక్రిడ్జ్ గ్రేడ్ 12 విద్యార్థి కుమారి సాయి గాయత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఘాజూ చమురు శుద్ధి కర్మాగారం మాత్రమే అనుకున్నాను, ఇక్కడకు వచ్చి ఘాజూ బృందంను కలసిన తర్వాత వారి సంస్కృతి మరియు HP FIRST తత్వం భోదపడింది అన్నారు. ఇది తమకెంతో ఉత్సాహాన్ని ఇచ్చింది అన్నారు.

## తొట్లకొండను సందర్శించిన వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్

విశాఖపట్నం: పర్యాటక ప్రాంతమైన తొట్లకొండ వద్ద భద్రతా ఏర్పాట్ల పై దృష్టి సారించారు వీఎంఆర్డీఏ అధికారులు. మంగళవారం కమిషనర్ బసంత్ కుమార్, ఇంజనీరింగ్, అటవీ శాఖల అధికారులతో తొట్లకొండను సందర్శించారు. ఎక్కడెక్కడ సి.సి కెమెరాల ఏర్పాటు చేయాలనే అంశాలపై అధికారులతో చర్చించారు. సి సి కెమెరాల ఏర్పాటు ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించవచ్చునని, త్వరలో పర్యాటక, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈ విషయమై సంప్రదింపులు నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని గుర్తించేందుకు కూడా పోలీసు సహకారం కోరతామన్నారు. సందర్శకులు ఎలాబడితే అలా వెళ్లకుండా నియంత్రించేందుకు గేట్లను ఏర్పాటు చేసే విషయం పరిశీలించారు. పారిశుద్ధ్యంపై కూడా దృష్టి సారించాలని, తొట్ల కొండను పర్యాటకులను ఆకట్టుకునేలా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ఎస్ ఈ రవి, ఈఈలు సతీష్ చంద్ర, మధుసూదన్, సోమశేఖర్ అటవీ అధికారి రాజరావు తదితరులు ఉన్నారు.

# అందరి సహకారంతోనే విజయవంతంగా విధులు నిర్వర్తించా

- విశాఖనగరం అభివృద్ధికి దోహదపడ్డాను
- త్రాగునీరు-పారిశుధ్యం - డ్రెయిన్ క్లీనింగ్‌లపై ప్రత్యేక శ్రద్ధ
- విశాఖలో విధి నిర్వహణ గొప్ప అనుభవం
- నూతన కమిషనర్ సృజన కూడా సమర్ధతతో నిర్వహిస్తారు
- ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: అందరి సహకారంతోనే విజయవంతంగా జివియంసి కమిషనర్ విధులు నిర్వర్తించినట్లు బదిలీపై వెళ్తున్న కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. విశాఖ నగర అభివృద్ధికి, స్మార్ట్‌సిటీ పనులను నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. త్రాగునీరు, పారిశుధ్యం-డ్రెయిన్ క్లీనింగ్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోబాటు దోమకారక వ్యాధులను నియంత్రణలో ఉంచినట్లు వెల్లడించారు. విశాఖలో విధులు నిర్వర్తించడం ఒక గొప్ప అనుభవంగా వెల్లడించారు. నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన డా.జి.సృజన కూడా సమర్ధతతో నిర్వహిస్తారని, విశాఖలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్నందున పూర్తి అవగాహన ఉందని అభిలషించారు.

జివియంసి అధికారులు నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి అదనపు కమిషనర్ (జనరల్) జివియస్ మూర్తి అధ్యక్షతవహిస్తు రెండు సంవత్సరాల పదకొండు నెలలపాటు కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన హరి నారాయణన్ తనదంటూ ప్రత్యేక శైలితో అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకొన్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల యస్.ఇ ఎం.వినయ్ కుమార్ విధినిర్వహణలో కఠినంగా ఉన్నా ఎంతో అంకితభావంతో కార్యక్రమాలను సమయ పాలనతో నిర్వర్తించేవారని వెల్లడించారు.

నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డా.జి.సృజన ను ఆత్మీయంగా స్వాగతం పలికారు. జివియంసి కమిషనర్‌గా ఎంతో సమర్ధంగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న హరి నారాయణన్ సేవలు కొనియాడుతూ డా.జి.సృజన అభినందనలు తెలిపారు.

ఆత్మీయ వీడ్కోలు సాదర స్వాగత కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జివియస్ మూర్తి, సిపి విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్‌అకౌంట్స్ వై. మంగపతి రావు, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, అమృత్ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, డిసిఆర్ ఆర్.సోమన్నారాయణ, విశాఖ మ్యూజియం క్యూరేటర్ ఎమ్.ఎన్.ఏ పాత్రుడు, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏసిపిలు, సూపరింటెండెంట్లు తదితరులు హాజరైనారు.

# గంటా అక్రమ నిర్మాణాన్ని ఉంచుతారా ? కూలుస్తారా?

- అవంతి అడ్డలోనే భారీగా అక్రమ నిర్మాణ తూట్లు...
- మొదటి సాక్ష్యం గా భీమిలి సీ.ఆర్.జెడ్ లో మాజీ మంత్రి గంటా అక్రమ నిర్మాణం
- సీ.ఆర్.జెడ్. లో భారీ అక్రమ నిర్మాణాలు
- మంత్రి ముత్తంశెట్టి దృష్టి పెడితే అక్రమాల పుట్ట బట్టబయలు



మధురవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోజురోజుకు ప్రజా పాలనలో కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తున్నారు.ఇటీవలే అక్రమకట్టడాల కూల్చివేత పై సంచలనాత్మక నిర్ణయం తో రాష్ట్రంలో ఒక్కసారిగా పరిస్థితులు వేడెక్కాయి. ఇప్పటికే అక్రమ కట్టడాలను కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులంతా సమాయత్తమవుతున్నారు. ఈ నిర్ణయంతో విశాఖ జిల్లాలో 2014 - 2019 భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన గంటాకు ముచ్చచమటలు పడుతున్నాయి. మూడు ఏళ్ళ క్రితం భీమిలి బీచ్ కు ఆనుకొని సుమారు 600 గజాల స్థలంలో విశాల వంతమైన మూడు అంతస్తుల భవనాన్ని సి.ఆర్.జెడ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భారీ భవంతి ని నిర్మించారు.అధికారులను భయ్యబ్రాంతులకు గురి చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన విషయం అందరకీ తెలిసిందే.

ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే మంత్రి అవంతి శ్రీనివాస్ ముఖ్య ప్రత్యర్థి కావడంతో మాజీ మంత్రి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయిని అక్కడ నేతలే గుసగుసలాడుకున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా కట్టిన ఈ విశాలమైన భవనాన్ని కూలగొట్టాలని అప్పట్లో అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎవరూ పట్టించుకొనే దాఖలాలు లేవు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయంతో రాష్ట్రంలో అక్రమ కట్టడాలు చేసిన వారిపై కొరడా ఝులిపించిడానికి అధికారులు సిద్ధం గా ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే భీమిలి బీచ్ లో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నిర్మించిన మూడంతస్తుల భవనం పై కూడా చర్యలు తీసుకోనున్నారని సమాచారం సిఆర్జెడ్ నిబంధనలకు పాతరేసి అడ్డగోలుగా నిర్మించిన ఈ భవనాన్ని కూల్చివేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అయితే సముద్ర తీరాన్ని సీ.ఆర్.జెడ్ అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. ఇప్పుడు జిల్లా మంత్రి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ప్రజావేదిక కూల్చివేత ప్రక్రియ ప్రారంభం



అమరావతి: ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాజధాని అమరావతిలో ప్రజావేదిక కూల్చివేత ప్రక్రియ ప్రారంభమైంది. సీఎం ప్రకటించిన 24 గంటల్లో కూల్చివేతకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే సీఆర్డీయే అధికారులు అక్కడికి చేరుకున్నారు. ప్రజావేదికలోని ఫర్నీచర్, ఏసీలు, మైకులు, ఎలక్ట్రానిక్ సామగ్రిని వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. పూలకుండీలను హైకోర్టు సమీపంలోని నర్సరీకి చేరవేస్తున్నారు. కూల్చివేతపై సీఆర్డీయే ఉన్నతాధికారులు, ఇంజినీర్లు సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన శివాచార్య మహాస్వామి



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శ్రీశైల జగద్గురు డాక్టర్ చన్నా సిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి కలిశారు. తాడేపల్లిలోని సీఎం వైఎస్ జగన్ నివాసంలో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌కు శాలువా కప్పి.. పుష్పగుచ్ఛంతో శివాచార్య మహాస్వామి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా ఉన్నారు.

# బిటిహెచ్ స్వీడన్‌తో ఏయూ అవగాహన ఒప్పందం

**అవగాహన ఒప్పందంపై సతకాలు చేసిన ఏయూ, బిటిహెచ్ ప్రతినిధులు**

**వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



విశాఖపట్నం : స్వీడన్‌లోని బ్లెకిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ టెక్నాలజీ (బిటిహెచ్‌తో) ఆంధ్రవిశ్వ విద్యాలయం తన సహకార అనుబంధాన్ని మరో ఐదేళ్లకాలానికి పొడిగించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, బిటిహెచ్ ప్రతినిధి ఆచార్య మేట్స్ వైబర్గ్‌లు నూతన అవగాహ ఒప్పందంపై స్వీడన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ రోజు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సంయుక్తంగా బిటిహెచ్ నాలుగు సంవత్సరాల బేచలర్ ఆఫ్ టెక్నాలజీ కోర్సులను నిర్వహిస్తోంది. దీనిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను నిర్వహిస్తారు. దీనిలో భాగంగా విద్యార్థులు మూడు సంవత్సరాలు ఏయూలోను, ఒక సంవత్సరం బిటిహెచ్‌లో చదవడం జరుగుతుంది. కోర్సు పూర్తిచేసిన తరువాత పీజీ కోర్సును బిటిహెచ్‌లో పూర్తిచేసే అవకాశం కల్పిస్తారు. కార్యక్రమంలో ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ధనుంజయ రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, బిటిహెచ్ ఇండియా ఇనీషియేటివ్ గరుదత్, బిటిహెచ్ డీన్‌లు లాండ్‌బర్గ్, బెన్నీ లోవస్ట్రార్మ్ తదితరులు పాల్గొన్నారు.

చదవండి..
చదివించండి..
విజయభాను

# ఆ బాలికకు హోంమంత్రి సుచరిత పరామర్శ



గుంటూరు: ప్రకాశం జిల్లా ఒంగోలులో అత్యాచారానికి గురైన బాలికను హోంమంత్రి సుచరిత, మంత్రులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, తానేటి వనిత పరామర్శించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ.. బాధిత బాలికకు రూ.10లక్షల పరిహారంతో పాటు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రుల కంటే శ్రేయోభిలాషులు ఉండరని పిల్లలు తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సుచరిత అభిప్రాయపడ్డారు. అమరావతిలో ఈ రోజు జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ఒంగోలు ఘటనలో బాధిత బాలిక వ్యవహారంపై ఆరా తీసిన విషయం తెలిసిందే. ఆమెకు పరిహారం అందించాలని హోంమంత్రి సుచరితకు సూచించిన నేపథ్యంలో ఆమె బాలికను పరామర్శించారు.

# అభూతకల్పనలు నాకు కొత్త కాదు

- ఎవరేమన్నా టీడీపీని వీడేది లేదు
- ప్రజా వేదిక కూల్చివేతపై పునరాలోచన చెయ్యాలి
- మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్



డాబాగార్డెన్స్: తెలుగుదేశం పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలోకి వెళ్తున్నారంటూ కొన్ని సోషల్ మీడియా అత్యుత్సాహం కారణంగా నాకే అనుమానం వచ్చేసిందని మాజీమంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళవారం నగరం లోని ఒక హెూటల్ లో నిర్వహించిన ఉత్తర నియోజక వర్గ కార్యకర్తల సమావేశం లో అయన మాట్లాడుతూ తానూ తెలుగుదేశం పార్టీని వీడేది లేదని తెలిపారు. తనపై ఆరోపణలు రావడం కొత్త కాదని, ఇలాంటి వార్తలు ఎన్నికల ముందు ప్రచారం చేశారు, ఎన్నికల్లోనూ చేశారు, ఫలితాలు వచ్చాక కూడా నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి గంటా టీడీపీ నుంచి బీజేపీ లోకి వెళ్తున్నారని, తన వెంట 15 మంది ఎమ్మెల్యే లు ఉన్నారని, ప్రస్తుతం కొలంబో లో క్యాంపు నిర్వహిస్తున్నారంటూ పుకార్లు ప్రతి టీవీ, సోషల్ మాధ్యమాల్లో విస్త ృతంగా ప్రచారం కావడంతో ప్రతి రోజు వందలాదిగా ఫోన్లు రావడంతో నాపై నాకే అనుమానం వచ్చిందని గంటా తెలిపారు. అయితే ఇవన్నీ అవాస్తవా లన్నారు. తన వ్యక్తిగత పనులపై, శ్రీలంక లోని ట్రింకోమలి లోని శక్తి పీఠం దర్శనం కోసం కొలంబో వెళ్లినట్టు తెలిపారు. తన వెంట ఒక్క ఎమ్మెల్యే కూడా రాలేదన్నారు. ప్రస్తుతం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని వివరించారు. ఎన్నికల ఫలితాల తర్వాత తానూ నగరంలో కార్యకర్తలకు అందుబాటులో లేనందున, మంగళవారం ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా వేదిక కూల్చివేత పై పునరాలోచన చెయ్యాలి. ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశాలు నిర్వహించాలంటే అనువుగా ఉండేందుకు ప్రజా ధనం తో నిర్మించినదే ప్రజావేదిక అని, దానికి ఒకటి రెండు అనుమతులు లేవు అనే సాకుచూపిస్తూ కూల్చివేయడం సరిదన్నారు. అక్రమం గా నిర్మించిన నిర్మాణాలను కూల్చడం సరికాదని, అయితే దీన్ని కూల్చేస్తే. . ప్రతి మూడు నెలలకోసారి జరిగే ఉత్తానాధికారుల సమావేశం నిర్వహించడానికి ఇంకో వేదిక లేదన్నారు. లేని పక్షంలో ఏదేని స్టార్ హెూటల్ లో సమావేశం నిర్వహించు కోవాలన్నారు. దీని కూల్చివేతపై పునరాలోచన చేయాలన్నారు. రాష్ట్రం లో అక్రమం గా నిర్మించిన కట్టడాలన్నీ కూల్చిన తర్వాతే దీనిపై ఆలోచన చెయ్యాలని సూచించారు.

అనంతరం విశాఖపట్నం ఉత్తర నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టీడీపీ విశాఖపట్నం నగర అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఏ రెహ్మాన్, పార్టీ అధికార ప్రతినిధి కాశి, సీనియర్ నాయకుడు భరణికాన రామారావు తదితరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com